
న్యాయం చేయండి
● ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్




కలెక్టరేట్ ఆవరణలో ధర్నా నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మేడ్చల్
మంగళవారం 29 ఆగస్టు 2017 20



- కులాల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు
- బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లతో స్వయం ఉపాధి రుణాలు అందించేందుకు సన్నాహాలు
- మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక
- ప్రతిపాదనలు పంపిన జిల్లా యంత్రాంగం
- రజకులు, నాయీబ్రాహ్మణులకు అత్యాధునిక మిషన్లు
- చేతివృత్తులపై ఆధారపడిన వారిపై సర్వే



బీసీలకు చేయూత

వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. బీసీ కార్పొరేషన్, అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబీసీ) కార్పొరేషన్ల ద్వారా చేయూతనందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అత్యంత వెనుకబడిన కులాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు గానూ రాష్ట్రంలో ఐదారు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు (ప్రయోగాత్మకంగా) కింద తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ జిల్లాల జాబితాలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాను చేర్చారు. దాదాపు 500 కుల సంఘాలు బీసీ సంక్షేమ శాఖలో రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. కులాల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బీసీల్లో చేతివృత్తులపై ఎంతమంది ఆధారపడి జీవనం గడిస్తున్నారు అన్న సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నారు.

వివరాలు 7లో

వరంగల్- హైదరాబాద్ జాతీయ రహదారి అవుశాపూర్ చౌరస్తా ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం ఏదో ఒక ఘటన చోటు చేసుకుంటునే ఉంది. రోడ్డు నిర్మాణ సంస్థలు మాత్రం నిబంధనలు, ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి రోడ్లు నిర్మాణం చేపట్టడంలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. జాతీయ రహదారి నిర్మాణం చేసే సమయంలో అవుశాపూర్‌ను రెండు భాగాలుగా విడదీసి గ్రామం మధ్యలో నుంచి రోడ్డు నిర్మాణం చేపట్టారు. భూగర్భ వంతెన (వెహికిల్ అండర్ పాస్) వేయకుండా చౌరస్తా ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణ సంస్థ చేతులు దులుపుకుంది.

ఆ చౌరస్తా.. ప్రమాదకరం

7



అవుశాపూర్ చౌరస్తా



మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులు

ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

● ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాధర్నా

6

'తెలుగు'కు పడదాం గొడుగు

● ఆదరణ కోల్పోతున్న తెలుగు భాష
● ఆంగ్లంపై మోజుతో తల్లిలాంటి భాషను విస్మరిస్తున్న తెలుగువారు
● నేడు తెలుగు భాష దినోత్సవం

11

● ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి
● హరితహారం లక్ష్యాలను అధిగమించాలి
● శిథిలావస్థ పాఠశాలల భవనాలకు మరమ్మతు చేపట్టాలి
● సమీక్ష సమావేశాల్లో కలెక్టర్ ఎంవీ.రెడ్డి

3

నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

స్వచ్ఛత దిశగా గ్రామాలు

● ముమ్మరంగా మరుగు దొడ్ల నిర్మాణాలు
● గాంధీ జయంతి నాటికి 100 శాతం పూర్తికి కార్యాచరణ
● కోనాపూర్‌లో నూటికి నూరు శాతం పూర్తి

వర్తమానం

ఆమనగల్లు: రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మండలంలో గ్రామాలు స్వచ్ఛత దిశగా అడుగులు వేస్తున్నాయి. బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలలో భాగంగా ప్రజలు ఇంటింటా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ చేయూతను సద్వినియోగం చేసుకుంటున్నారు. అధికారులు ప్రజాచైతన్య కార్యక్రమాలు చేపట్టి చొరవ తీసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు కూడా ఈ విషయంలో అధికారులకు తగిన సూచనలు చేస్తున్నారు. స్వచ్ఛభారత్ మిషన్, నిర్మల్ భారత్ అభియాన్, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అడిగిన వారందరికి మరుగుదొడ్లు ప్రభుత్వం మంజూరు చేస్తోంది. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.12 వేలు ఆర్థిక సహాయం అందిస్తుంది. జిల్లాలో ఆమనగల్లు మండలం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల విషయంలో ఆదర్శంగా నిలిచింది.

ఎస్‌బీఎమ్‌లో ఐదు గ్రామాల ఎంపిక

మండలంలో 11 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. మొదటి విడతగా 5 గ్రామాలను మరుగుదొడ్ల నిర్మాణానికి ఎంపిక చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 347, స్వచ్ఛ భారత్ మిషన్‌లో 412 చొప్పున ఆయా గ్రామాలలో 759 మరుగుదొడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు 364 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. మరో 200 నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయి. ఆయా మరుగు దొడ్ల నిర్మాణాలకు సంబంధించి ఈజీఎస్ ద్వారా రూ.43.68 లక్షలు బిల్లులు చెల్లించారు. లబ్ధిదారులకు బిల్లులు సకాలంలో అందక ఇబ్బంది పడుతుండడం గమనించి ప్రత్యేక నిధి నుంచి కలెక్టర్ రఘునందన్ రావు రూ.51.36 లక్షలు విడుదల చేశారు. దాంతో లబ్ధిదారులు నిర్మాణాలు మరింత వేగవంతం చేశారు.



మరుగు దొడ్ల నిర్మాణంతో పరిశుభ్రంగా మారిన అంతర్గత రోడ్డు



నూటికి నూరు శాతం మరుగు దొడ్లు నిర్మించుకున్న కోనాపూర్ పంచాయతీ

నిర్మాణాలు ఇలా...

వాస్‌దేవ్‌పూర్‌లో 204 మరుగుదొడ్లు మంజూరు చేయగా 196, విఠాయిపల్లిలో 162కు 64, రాంనుంతలలో 93కు 49, సీతారాంనగర్ తండాలో 209కి 156, కోనాపూర్‌లో 91కి 91 మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేశారు. కోనాపూర్ నూటికి నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టి జిల్లాలోనే ఆదర్శంగా నిలిచింది. వాస్‌దేవ్‌పూర్ గ్రామ పంచాయతీలో మరుగుదొడ్ల నిర్మాణాలకు గిరిజనులు ఆసక్తి చూపడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

ఎప్పటికప్పుడు నిర్మాణాల పరిశీలన..

ఎస్‌బీఎమ్‌లో ఎంపిక చేసిన కోనాపూర్, సీతారామ్‌నగర్ తండా, రాంనుతల, వాస్‌దేవ్‌పూర్, విఠాయిపల్లి గ్రామాలలో మరుగుదొడ్ల నిర్మాణాలను ఎంపీడీవో వెంకట్రాములు ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు. పనుల వేగవంతానికి, లక్ష్యాల పూర్తికి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎల్లమ్మ, అలివేలు, శ్వేతానంద్, నంద్యానాయక్, సాలయ్య మరుగుదొడ్ల నిర్మాణం గురించి ఇంటింటికి తిరిగి పనుల వేగవంతానికి కృషి చేస్తున్నారు. గ్రామ కార్యదర్శులు ఉన్నతాధికారుల ఆదేశంతో నూటికి నూరు శాతం నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు.

నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి బిల్లులు

మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తిచేసుకున్న వారికి వెంటనే బిల్లులు చెల్లిస్తున్నారు. అసంపూర్తి పనులకు బిల్లులు చెల్లించడం లేదు. నిర్మాణాలకు ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లిస్తే మిగులు పనులను పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలేస్తారన్న భావనతో బిల్లులు చెల్లించడం లేదని ఓ అధికారి తెలిపారు. కాగా నిర్మాణాలకు బిల్లుల చెల్లింపుకు నిధుల కొరత లేదని అధికారులు పేర్కొంటున్నారు.

గ్రామాల్లో పరిశుభ్రత..

స్వచ్ఛభారత్ మిషన్‌లో ఎంపిక చేసిన గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నాయి. గతంలో ఇళ్లలో మరుగు దొడ్లు లేక గ్రామ, పరిసర ప్రాంతాలలోనే మలమూత్ర విసర్జనలు చేసేది. ప్రభుత్వ ప్రోత్సాహం, ప్రజల చైతన్యంతో ఇప్పుడు పరిస్థితులు మారాయి. ఇళ్లలోనే నిర్మాణాలు చేపట్టి అక్కడే మలమూత్ర విసర్జన చేస్తుండడంతో స్వచ్ఛత దిశగా మారుమూల గ్రామాలు కూడా అడుగులు వేస్తున్నాయి.



ఎస్‌బీఎమ్‌లో నిర్మించుకున్న మరుగుదొడ్డి

నూరు శాతం నిర్మాణాలు

గాంధీ జయంతికి రాంనుంతల, వాస్‌దేవ్‌పూర్, విఠాయిపల్లి, సీతారాంనగర్, కోనాపూర్‌లలో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కార్యాచరణ సిద్ధం చేశాం.



-వెంకట్రాములు, ఎంపీడీవో

ఇబ్బందులు తప్పాయి

గతంలో మరుగుదొడ్డి లేక తీవ్ర ఇబ్బంది పడేది. ప్రభుత్వాలు అందిస్తున్న చేయూతతో ఇంటింటా మరుగు దొడ్డి నిర్మించుకొని ఇబ్బందులు తొలగించుకున్నారు.



-నర్మద, మహిళా సంఘం అధ్యక్షురాలు

ఇంటింటికి తిరిగి తెలుపుతున్నాం

ఇంటింటికి తిరిగి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. వారు కూడా నిర్మాణాలకు ముందుకు వస్తున్నారు.



-సాలయ్య, సర్పంచ్

నిర్మాణం పూర్తి చేసుకున్నా..

ప్రభుత్వం అందించిన డబ్బుతో ఇంట్లో మరుగు దొడ్డి నిర్మించుకున్నాను. బిల్లు కూడా రూ.12 వేలు అందింది. ఇప్పుడు ఇబ్బంది తొలగింది.



-భీమమ్మ, లబ్ధిదారు

ఆంధ్రజ్యోతి / ఇంటర్వ్యూ

బస్‌స్టేషన్ల ఆధునికీకరణకు చర్యలు

● జిల్లాలో రోజూ 95 వేల కిలోమీటర్లు తిరుగుతున్న బస్సులు
● రోజుకు రూ. 28 లక్షల ఆదాయం
● ఆర్టీసీ ఆత్మీయ పలకరింపు కార్యక్రమం
● వికారాబాద్ జిల్లా ఆర్టీసీ డివిజనల్ మేనేజర్ భవానీప్రసాద్



వికారాబాద్ అర్బన్ : జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి బస్‌స్టేషన్ల ఆధునికీకరణ కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. ఈ మూడు డిపోల పరిధిలో మొత్తం 269 బస్సులు రోజూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. ప్రస్తుతం తాండూరు డిపోకు కొత్తగా నాలుగు ఏసీ బస్సులు కేటాయించగా, అవి తాండూరు నుంచి హైదరాబాద్‌కు నడుస్తున్నాయి. ఆ డిపోలో 7 డీలక్స్ బస్సులు ఉండగా, ఎక్స్‌ప్రెస్ బస్సులు తాండూరు డిపోలో 20, పరిగి డిపోలో 28 ఉన్నాయి. ఈ మూడు డిపోల్లో కలిపి 207 పల్లెవెలుగు బస్సులు తమ గమ్యస్థానాలకు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. తాండూరు డిపోలో 11 ఎక్స్‌ప్రెస్ బస్సులకు బదులుగా కొత్త బస్సులు తీసుకోవడం జరిగింది. ఈ బస్సులు ప్రతిరోజూ 95 వేల కిలోమీటర్లు తిరుగుతూ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. మూడు డిపోల నుంచి రోజుకు రూ.28 లక్షల వరకు ఆదాయం సమకూరుతోంది. రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా పరిధిలోని డిపోలే లాభాల్లో ముందు వరుసలో ఉన్నాయి. ఈ మూడు డిపోల నుంచి దూర ప్రాంతాలైన గుడివాడ, యాదగిరిగుట్ట, భద్రాచలం, శ్రీశైలం, ఒంగోలు, కుంట తదితర ప్రాంతాలకు బస్సులు నడుస్తున్నాయి. వికారాబాద్ డిపోకు కొత్తగా రెండు ఎక్స్‌ప్రెస్ బస్సుల కోసం ప్రతిపాదనలు పంపించడం జరిగింది. ఆ ఎక్స్‌ప్రెస్ బస్సులు రాగానే రోజూ వికారాబాద్ - హైదరాబాద్ మధ్య నడిపిస్తాం. పరిగి నుంచి శ్రీశైలం వరకు కొత్తగా బస్సు నడుపాలనే ప్రతిపాదన ఉంది. రూట్ సర్వే చేసిన తరువాత ఉన్నతాధికారుల నుంచి అనుమతి లభించిన తరువాత శ్రీశైలం క్షేత్రానికి బస్సు నడుపుతాం. పది రోజుల కిందటనే ఒంగోలుకు బస్సు ప్రారంభించాం. ఆశించిన ఆదాయం సమకూరుతుందన్న నమ్మకం ఉంది. రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మహేందర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో తాండూరు బస్‌స్టేషన్ ఆవరణలో కొత్తగా నాలుగు ప్లాట్‌ఫారాలు పునరుద్ధరించడం జరిగింది. అదేవిధంగా పరిగి డిపో అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి రూ.20 లక్షలు కేటాయించారు. ఈ నిధులకు మరో రూ. 20 లక్షలు అదనంగా జోడించి ఈ బస్‌స్టేషన్ ఆధునికీకరణకు కృషి చేస్తాం. టెండర్ పిలిపించి బస్ స్టేషన్ల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. వికారాబాద్ బస్‌స్టేషన్ ఆధునికీకరణ కోసం కూడా అవసరమైన కృషి చేస్తున్నాం. గత జనవరి నుంచి ఇప్పటి వరకు మూడు డిపోల్లో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో అయిదు మంది తమ ప్రాణాలు కోల్పోయారు. ఆర్టీసీ కొత్తగా ఆత్మీయ పలకరింపు అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రయాణికులతో మాట్లాడే విధానంలో మార్పు రావాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ప్రయాణికులను ఆత్మీయంగా పిలిచి బస్సులోకి ఎక్కించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం. ఈ మేరకు కండక్టర్లు, డ్రైవర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఆర్టీసీ సిబ్బంది ఆత్మీయ పలకరింపుతో ప్రయాణికులకు సంస్థ మరింత దగ్గరయ్యేందుకు అవకాశం ఉంది. వికారాబాద్ బస్‌స్టేషన్‌లో లైటింగ్ ఉండేలా చూస్తున్నాం. బస్ స్టేషన్ ఆవరణలో ఇటీవల పార్కింగ్‌కు టెండర్ పిలిచి కొత్తగా పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగింది. ప్రజలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి తమ గమ్యస్థానాలకు సురక్షితంగా చేరుకోవాలనేదే ఆర్టీసీ సంకల్పం.

కోర్కెలు తీర్చే వేంకటేశ్వరుడు



శామీర్‌పేట రూరల్: భక్తులు కోరిన కోర్కెలు తీర్చుతు కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం ఉద్దెమర్రి గ్రామంలో వాగు సమీపంలో వెలసియున్నది. ఈ ఆలయం అతి పురాతన ఆలయంగా అక్కన్న, మాదన్న నిర్మించారని గ్రామస్థులు చెప్తుంటారు. ఈ ఆలయంలో వేంకటేశ్వరుడు నిత్యం భక్తులకు దర్శనమిస్తు దేదీప్యమానంగా వెలుగొందుతున్నాడు. ఈ ఆలయంలో పూర్వం దొంగలు పడి ఆలయంలోని పలు విగ్రహాలను దోచుకెళ్లారని గ్రామస్థులు అంటున్నారు. తర్వాత ఆలయం కొన్ని రోజులు మూతపడగా, గ్రామస్థులు అందరూ కలిసి విగ్రహాలను ప్రతిష్ఠించడంతో ఆ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిశాయని గ్రామ పెద్దలు చెప్తున్నారు. అప్పటి నుంచి ప్రతి రోజు ఆలయంలో పూజలు చేస్తున్నారు. ప్రతి ఏటా వార్షికోత్సవం, లక్ష పుష్పార్చన, దసరా తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయానికి హైదరాబాద్ నుంచే కాక చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివస్తుంటారు.

ఉద్యోగపర్వం

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

● రవిప్రకాష్, మేడ్చల్ జిల్లా టీఎన్జీవో కో-కన్వీనర్



కీసర రూరల్ : కాంట్రిబ్యూటెడ్ పింఛన్ విధానాన్ని రద్దుచేసి పాత విధానాన్నే అమలు చేయాలి. సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఈ నెల 30, 31 తేదీల్లో ఉద్యోగులందరం నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నాం. సెప్టెంబర్ ఒకటిన జిల్లా కేంద్రంలో, అన్ని డివిజన్ కేంద్రాల్లో, నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరూ ఒక్క రోజు సెలవు పెట్టి నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించనున్న ఉద్యోగులు పెద్దఎత్తున నిరసన కార్యక్రమంలో పాల్గొననున్నారు. సీపీఎస్‌తో సెప్టెంబర్ 4, 2014 అనంతరం ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారి ఉద్యోగ మూలవేతనం, కరువు భత్యం నుంచి పది శాతం తీసి, అందుకు సమానమైన రూపాయలు ప్రభుత్వ వాటాగా ఉద్యోగి ప్రాన్ అకౌంట్లో జమచేస్తారు. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవీ విరమణ అనంతరం వాటిని తిరిగి పొందవచ్చును. అనంతరం ఉద్యోగికి ఎటువంటి పింఛన్ ఉండదు. ఉద్యోగి విధి నిర్వహణ కాలంలో మరణించినా వారి కుటుంబానికి ఎటువంటి పింఛన్ లభించదు. ఉద్యోగి పదవీ విరమణ నాటికి ఖచ్చితమైన డబ్బు లభిస్తుందన్న నమ్మకం లేదు.

నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి

● వేర్వేరు సమీక్ష సమావేశంలో కలెక్టర్ ఎంవీ.రెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎంవీ రెడ్డి, హాజరైన అధికారులు

కీసర రూరల్ : గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 14 చెరువుల్లో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి చెరువుకు ప్రత్యేకాధికారిని నియమించామని తెలిపారు. అన్ని చెరువుల వద్ద క్రేన్‌లను సిద్ధంగా ఉంచాలని, సక్రమంగా పనిచేసే వాటిని అందుబాటులో ఉంచి సమస్య లేకుండా చూడాలని సూచించారు. చెరువుల వద్ద గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని, ప్రమాదాల నివారించేందుకు డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. చెరువుల వద్ద పార్కింగ్ సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం జరిగే చెరువుల వద్ద పవిత్రంగా ఉండాలని, మాంసం, మద్యం విక్రయాలను నిషేదించాలన్నారు. ప్లాస్టిక్, ఇతర వస్తువులను చెరువులో వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిమజ్జనానికి తరలి వచ్చే వారికి తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. చెరువుల వద్ద భద్రతను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులకు సూచించారు.

హరితహారం లక్ష్యాలను సెపెంబర్ 10లోగా సాధించాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో హరితహారం పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో తప్పనిసరిగా 40 వేల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఇప్పటి వరకు గిరిజన, మైనారిటీ, బీసీ, వైద్య, మత్స్య శాఖలు మొక్కలు నాటలేదని, ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖలు అతి తక్కువ శాతం మొక్కలు నాటారని తెలిపారు. 10 రోజుల్లో ఆయా శాఖలు తమకు కేటాయించిన లక్ష్యాలను అధిగమించాలని సూచించారు. వారం రోజుల్లో జియోట్యాగింగ్ పూర్తి చేయాలని, 4వేల మొక్కలకు 10 మంది హరితసేనలను నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు మేడ్చల్, కుత్బుల్లాపూర్ మండలాల్లో 64 శాతం, ఘట్‌కేసర్‌లో 54, కీసరలో 53, శామీర్‌పేటలో 50, ఎక్సైజ్ శాఖ 43, మైన్స్ అంబ్ జువాలనజీ 45, డీఈఓ 52, ఆర్అండ్‌బీ 67, పరిశ్రమలు 72, మేడ్చల్ మున్సిపాలిటీ 75, బోడుప్పల్, ఫీర్జాదిగూడ నగర పంచాయతీలు 100 శాతం మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. సెపెంబర్ 10లోగా లక్ష్యాలను అధిగమించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్ఓ నరసింహరావు, డీపీఓ సురేష్ మోహన్, డీఆర్‌డీవో కౌటిల్య, జిల్లా అధికారులు, ఎంపీడీఓలు, ఈఓపీఆర్‌డీలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీకి చర్యలు తీసుకోవాలి..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ చీరల పంపిణీ పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం బతుకమ్మ చీరల పంపిణీ, భారీ వర్షాలపై తీసుకోవలిసిన జాగ్రత్తలు, ఓటర్ల జాబితా సవరణలపై డిప్యూటీ మున్సిపల్ కమిషనర్‌లు, తహసీల్దార్‌లు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వచ్చే నెల 18, 19, 20 తేదీల్లో రేషన్ దుకాణాల వారీగా చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపడతున్నందున, ఇందుకు స్థలం, సిబ్బంది, ప్రచార ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో దాదాపు 4.5 లక్షలు, గ్రామీణ ప్రాంతాల్లో 1.5 లక్షల మహిళలకు చీరల పంపిణీ చేయనున్నామన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యాలయాలు, పట్టణ ప్రాంతాలలో పాఠశాలలు, కమ్యూనిటీహాళ్లలో చీరలను భద్రపరచడంతో పాటు పంపిణీ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

భారీ వర్షాలపై సమీక్ష

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పురాతన భవనాలు, కూలేందుకు సిద్ధంగా ఉన్న వృక్షాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఓటరు జాబితా సవరణలపై సమీక్షిస్తూ....

జీహెచ్ఎంసీ పరిధిలోని నాలుగు నియోజకవర్గాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఓటర్ల జాబితా సవరణలు వేగవంతం చేసి, వచ్చేనెల 15నాటికి పూర్తి చేయాలని ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలను ఆదేశించారు. పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రారంభించకపోవడంపై మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్యాబ్‌లు, సిమ్‌లు సరఫరా చేసినప్పటికీ సవరణలు జరుగకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ దీనికి ఈఆర్‌వోలు, ఏఈఆర్‌వోలు పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. డాటా ఎంట్రీ ఆపరేటర్‌లను కేటాయించడంలో నిర్లక్ష్యం వహించిన ఏజన్సీలపై తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ధర్మారెడ్డి, డీఆర్‌వో సురేందర్‌రావు, డీపీఓ సురేష్‌మోహన్, డీఆర్‌డీఓ కౌటిల్య, డీఎంఅండ్‌హెచ్ఓ దాస్యానాయక్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌లు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి..

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సమీక్షిస్తూ కమిటీలో ఉండే సభ్యులు రైతులు, పట్టాదారులై ఉండాలని తెలిపారు. జిల్లాలో 110 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, గ్రామ స్థాయి కమిటీలకు తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు. ప్రతి కమిటీలో 15 మంది సభ్యులు ఉండాలని, ఇందులో 5మంది మహిళలు ఉండాలని కలెక్టర్ సూచించారు. గ్రామస్థాయి కమిటీ మండల కమిటీని, మండల స్థాయి కమిటీ జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలను ఆర్‌డీఓ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్నుకుంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాస్, డీపీఓ సురేష్‌మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి శోభారాణి, మేరీ రేఖ, ఆర్‌డీఓలు మధుసూదన్, హనుమంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి..

ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజావాణిని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ యం.వి.రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజల నుంచి పలు ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పరిష్కారం కాని పక్షంలో అర్జీదారునికి సరైన వివరణ ఇవ్వాలని సూచించారు. ప్రజావాణిలో పలు అంశాలపై ఫిర్యాదులు వచ్చాయి.

ఉద్యోగం ఇవ్వాలని..

ఉద్యోగం ఇవ్వాలని ఎర్ర విజయ కలెక్టర్‌కు మనవి చేసుకుంది. కీసర మండలం చీర్యాల్‌లో సీఆర్‌పీగా విధులు నిర్వహిస్తున్న తన భర్తను అకారణంగా, ఎటువంటి సమాచారం లేకుండా ఉద్యోగం నుంచి తొలగించడంతో, అతను మానవ హక్కుల సంఘంను ఆశ్రయించాడని తన వినతిలో పేర్కొంది. అందుకు డీఈఓ హెచ్ఆర్‌సీ నుంచి వైదొలిగితే తమ ఉద్యోగం తమకు ఇస్తానని తెలిపారని, కేసును ఉపసంహరించుకున్నాక అధికారులు స్పందించక పోవడంతో తన భర్త తీవ్ర మనస్తాపానికి గురై గుండె పోటుతో మరణించాడని కలెక్టర్‌కు ఆవేదన వెళ్లబోసుకుంది. కుటుంబ పెద్ద దిక్కు లేనందున తన కుటుంబం గడవడానికి ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించింది.

శిథిలావస్థలో ఉన్న పాఠశాలల భవనాలను కూల్చివేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న భవనాలను కూల్చి వేయడంతో పాటు, చిన్న చిన్న మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతలో 26, జిహెచ్ఎంసీ పరిధిలో 37, మొత్తం 63 పాఠశాలల భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వెల్లడించారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు, మౌలిక వసతులు తదితర ఏర్పాట్లపై నివేదిక సమర్పించాలని విద్యాశాఖ అధికారికి సూచించారు. పాఠశాలలు పరిశుభ్రంగా ఉండేందుకు సెప్టెంబర్ ఒకటి నుండి 15 వరకు స్వచ్ఛ పకువాన్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీఈవో తెలిపారు. విద్యుత్ శాఖపై సమీక్షిస్తూ వేలాడుతున్న విద్యుత్ వైర్లను సవరించాలని సూచించారు.

రైతు సమన్వయ కమిటీల ఏర్పాటుపై రేపు జిల్లా మంత్రి మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించన్నుట్లు తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. పలు శాఖలకు సంబంధించిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున, ఆయా శాఖల అధికారులను అందుకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. వార్తా పత్రికల్లో వచ్చిన ప్రతికూల వార్తలకు వెంటనే స్పందించాలని సూచించారు.

సంసద్ ఆదర్శ్ గ్రామీణ్ యోజన పథకంలో భాగంగా పార్లమెంట్ సభ్యులు ఎంపిక చేసుకున్న దుండిగల్ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ సరేందర్‌రావు, డీపీవో సురేష్ మోహన్, డీఆర్‌డీఓ కౌటిల్య, సీపీవో సౌమ్మ, డీఈఓ ఉషారాణి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఏడుగురు పేకాటరాయుళ్ల రిమాండ్

● రూ. 21,890 నగదు, 4 ద్విచక్ర వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్న పోలీసులు

శామీర్‌పేట: ఏడుగురు పేకాటరాయుళ్ల నిందితులను పోలీసులు సోమవారం కోర్టుకు రిమాండ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం ఈ సంఘటన వివరాలిలా ఉన్నాయి. శామీర్‌పేట మండలం తూంకుంట గ్రామ పరిధిలోని ప్రసాద్ వ్యవసాయ బీర తోటలో నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు గుట్టుగా పేకాట ఆడుతున్నారు. కాగా ఈ విషయంపై పోలీసులకు విశ్వసనీయ సమాచారమందింది.

శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి, ఎస్ఐలు, కానిస్టేబుళ్ళు తూంకుంట పరిధిలో పేకాట ఆడుతున్న స్థావరంపై పకడ్బందీగా దాడులు చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని అరెస్టు చేశారు. కాగ పేకాట ఆడిన నిందితుల నుంచి రూ. 21, 980 నగదు, నాలుగు ద్విచక్ర వాహనాలు, ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అల్వాల్, మాసబ్‌ట్యాంక్, కార్కనా, తదితర ప్రాంతాలకు చెందిన ఏడుగురు పేకాట నిందితులను సోమవారం పోలీసులు కోర్టుకు రిమాండ్ చేశారు. ఈ కేసును శామీర్‌పేట ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు.

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా అరుణ్‌యాదవ్

మేడ్చల్ : బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మేడ్చల్‌కు చెందిన అరుణ్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు నగరంలోని బీసీ భవన్‌లో బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య నియామక పత్రంను అందజేశారు. విద్యార్థులు తమ హక్కుల కోసం పోరాడాలని మేడ్చల్ విద్యార్థి సంఘం మండల స్థాయి, గ్రామస్థాయిలో నిర్మాణం చేయాలని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. అదే విధంగా మేడ్చల్ నియోజకవర్గ అధ్యక్షునిగా గౌర్ల అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన ఆర్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేసి విద్యార్థుల సమస్యలపై పోరాడుతామని తెలిపారు.

'డబుల్ బెడ్ రూం నిర్మించే స్థలాన్ని మార్చాలి'

శామీర్‌పేట: తూంకుంట గ్రామ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణం కోసం ప్రతిపాదించి కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని మార్చాలని ఎంపీపీ చంద్రశేఖర్‌తో పాటు స్థల బాధిత దళితులు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశారు. తూంకుంట గ్రామ పరిదిలోని నల్లకుంట చెరువు సమీపంలో గల సర్వే నెంబర్లు- 132 1, 132 2లోని మొత్తం 12-32 ఎకరాల విస్తీర్ణం గల ప్రభుత్వ భూమిని దాదాపు 60 ఏళ్ళుగా ఆ గ్రామానికి చెందిన 13 మంది దళిత కుటుంబాలు జీవనాధారంగా వ్యవసాయం చేసుకుంటు బతుకుతున్నారు. కాగ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రభుత్వ భూమిలో నుంచి 8 ఎకరాల్లో నగరంలోని పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించడానికై మండల రెవిన్యూ అధికారులు హెచ్ఎండిఎకు కేటాయించి అప్పగించారు. కాగ ఈ 8 ఎకరాల ప్రభుత్వ స్థలంలో మూడు వేల డబుల్ బెడ్ రూం ఇళ్ళను నిర్మించేందుకై హెచ్ఎండిఎ అధికారులు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను విరమించి మరో చోట కేటాయించి ఇవ్వాలని కోరుతూ సోమవారం 30 మంది బాధిత దళితులు కలెక్టర్ కార్యాలయానికి తరళివెళ్ళారు.

'ప్రమాదాలు జరుగకుండా గణేశ విగ్రహాలను నిమజ్జనం చేయాలి'

● ఎంపీపీ చంద్రశేఖర్ పిలుపు

శామీర్‌పేట: ప్రమాదాలు, అపశ్రుతులు జరుగకుండా ప్రశాంతంగా చెరువు నీటిలో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేయాలని ఎంపీపీ చంద్రశేఖర్ పిలుపు నిచ్చారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకై సోమవారం సాయంత్రం ముఖ్య అతిథిగా ఎంపీపీ చంద్రశేఖర్ విచ్చేసి భక్తులతో కలిసి చెరువు వద్ద భారీ క్రేన్ సౌకర్యాన్ని ప్రారంభించారు. అనంతరం గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు పెద్ద చెరువు వద్దకు తెచ్చిన గణపతి విగ్రహాలను క్రేన్‌లో పెట్టి ఎంపీపీ చంద్రశేఖర్‌తో పాటు ఉత్సవాల నిర్వాహకులు భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. పెద్ద చెరువు వద్ద ఎలాంటి అల్లర్లు, అపశ్రుతులు జరుగకుండా ముందు జాగ్రత్త చర్యగా ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డి పకడ్బందీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దీంతో శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో గణేశ్ ఉత్సవాల నిర్వాహకులు ప్రశాంతంగా విగ్రహాలను నిమజ్జనం చేస్తున్నారు.

రామకృష్ణాపురం రైతు బజార్‌లో కూరగాయల ధరలు

నేరేడ్‌మెట్: టమాట-43, వంకాయ-25, బెండకాయ-23, పచ్చిమిర్చి-23, కాకరకాయ- 18, బీరకాయ-18, క్యాబేజి-17, బీన్స్-33, క్యారెట్-41, కాలిఫ్లవర్-18, దొండకాయ-25, చిక్కుడు-43, గోకరకాయ-23, బీట్‌రూట్-23, కాప్సికం-31, ఆలుగడ్డ-15, కీరా-13, దోసకాయ-15, సొరకాయ-13, పొట్లకాయ-13, కందగడ్డ-21, అరటి-10, చామగడ్డ-25, ముల్లంగి-9.



ఒకే టీకా రెండు వ్యాధులకు చెక్

- ఉధృతంగా తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమం
- 37,480 మంది విద్యార్థులకు టీకాలు
- 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి తప్పనిరి



అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

వెంకటాపురం: ప్రాణాంతక వ్యాధులైన మీజిల్స్ (తట్టు) రుబెల్లా వ్యాధులకు ఒకే టీకా (ఎంఆర్)తో చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా తెలంగాణలో ఆగస్టు 17 నుంచి ఎంఆర్ టీకాలు వేసే ప్రక్రియను వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కొనసాగుతోంది. జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ పరిధిలోని వెంకటాపురం, అల్వాల్, మచ్చబొల్లారం, యాప్రాల్ ప్రాంతాలలోని ప్రీ స్కూళ్లు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న చిన్నారులతో కలిపి 37,480 విద్యార్థులను గుర్తించారు. సూమారు నెల రోజుల ముందు నుంచే విద్యాశాఖ సహకారంతో సర్కిల్ పరిధిలోని అన్ని పాఠశాలలనుంచి విద్యార్థుల సంఖ్య సేకరించిన అధికారులు ఇప్పటికే 50 శాతానికిపైగా టీకాలు వేశారు. ఇందుకు గాను ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, డాక్టర్‌ల బృందం, సూపర్‌వైజర్‌లతో పాటు వైద్య సహాయక సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు. పాఠశాలలో అందుబాటులో లేనివారి కోసం ప్రతి ఆరోగ్య కేంద్రంతో పాటు ప్రధాన కూడళ్ల వద్ద టీకా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. పల్స్ పోలియో మాదిరిగానే క్షేత్ర స్థాయిలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు.



వ్యాక్సిన్ ఎక్కడ లభిస్తుంది

మీజిల్స్- రుబెల్లా కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ వ్యాక్సిన్‌ని అందరికీ ఉచితంగా అందిస్తోంది. ఈ వ్యాక్సిన్ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు ఇవ్వనున్నారు. అలాగే ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కూడా అందుబాటులో ఉంచారు.

ఇదివరకు వేసుకున్నా.. మళ్లీ వెయించుకోవాలి

మీ పిల్లలకు ఇది వరకు ఈ టీకాలు వేయించినా.. ఇప్పుడు పాఠశాలలలో వేసే ఎంఆర్ వ్యాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు వారందరూ తప్పక వేయించుకోవాలి. వ్యాక్సిన్ చాలా సురక్షితమైనది. దీనివల్ల చిన్నారుల్లో మీజిల్స్ -రుబెల్లా వైరస్‌ను ఎదుర్కోగలిగే శక్తి లభిస్తుంది. వ్యాక్సిన్ వేయడానికి అల్వాల్ సర్కిల్ పరిధిలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి.

- డాక్టర్ ఆరుణ అల్వాల్ ప్రాథమిక కేంద్రం

మీజిల్స్ (తట్టు)

మీజిల్స్ ఇది ఒక ప్రాణాంతక వైరస్ ద్వారా వ్యాప్తిచెందే వ్యాధి. చిన్నపిల్లలకు వైకల్యం కలిగించి వారి మరణాలకు దారి తీస్తుంది. ఈ వ్యాధి అతివేగంగా వ్యాప్తి చెందుతుంది. వ్యాధి సోకిన వారు దగ్గినా, తుమ్మినా వెంటనే ఇతరులకు వ్యాప్తి స్తుంది. వ్యాధి సోకిన వారు గూలాబీ- ఎరుపు రంగు మచ్చలు శరీరంపై రావడం, జ్వరం, జలుబు, దగ్గు, కళ్లు ఎర్రబారడం తదితర లక్షణలు కలిగి ఉంటారు.

రుబెల్లా

ఇది పిల్లలపై కొద్దిగా తక్కువ ప్రభావం చూపుతుంది. శరిరమంతట దుదుర్లు, తెలికపాటి జ్వరం, వికారం, కండ్ల కలకల రుబెల్లావ్యాది లక్షణలు. అలాగే చెవి, మెడ వెనుక బాగంలో శోషరస గ్రందులు ఉబ్బుతాయి. మహిళలలో అర్థరైటీస్, కీళ్లలో విపరీతమైన నొప్పులు వస్తాయి. ఈ వైరస్ బాలబాలికలకు ఇద్దరికి సోకుతుంది. రుబెల్లా వ్యాదికి వ్యాక్సిన్ వేసుకోవడం తప్ప ఎలాంటి ప్రత్యేకచికిత్స లేదు.

గణనాథుడికీ తప్పని వరద ముప్పు


ముంపు కారణంగా గణేశుడిని తరలించిన శ్రీనివాస్‌నగర్ ప్రజలు

అల్వాల్: రెండు రోజులుగా కురిసిన వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయ్యాయి. దీంతో స్థానిక ప్రజలతో పాటు గణనాథునికి కూడా ఇబ్బందులు తప్ప లేదు. గణనాథునికి ఇబ్బందులు ఏమిటని అనుకుంటున్నారా? వరద ముప్పుతో అల్వాల్‌లోని లోతట్టు ప్రాంతాలలో మోకాళ్ల లోతు వరద నీరు చేరింది. గీతా స్కూల్ ప్రాంతంలోని శ్రీనివాసనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద పెద్ద ఎత్తున వరద నీరు నిలవడంతో నిర్వాహకులు హుటాహుటి నా గణనాథున్ని మరో ప్రాంతానికి తరలించారు.

చెత్త లారీలో గణేశులను తరలించడంపై

డీసీని కలిసిన బీజేపీ నేతలు


డీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నేతలు

అల్వాల్: ఇటీవల జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గణనాథులను అల్వాల్ సర్కిల్ సిబ్బంది చెత్త లారీలో తీసుకురావడంపై బీజేపీ నాయకులు డీసీని కలిసి వినతిపత్రం సోమవారం అందజేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా అధికారులు వ్యవహరించారని బీజేపీ సీనియర్ నాయకులు రాజసింహారెడ్డి ఆరోపించారు. ఇలాంటి చర్యలు పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ నళిని పద్మావతిని కోరారు. అయితే లారీని శుభ్రం చేసిన తరువాతనే గణాధులను లారీలో తరలించామని, ఆమె వారికి వివరించారు. అయినప్పటికీ ఇలాంటివి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని బీజేపీ నేతలకు వివరించారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

నేరేడ్‌మెట్ : నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ఐక్యంగా సామరస్యంతో శాంతియుతంగా జరుపుకోవాలని స్థానిక కార్పోరేటర్ కటికనేని శ్రీదేవి అన్నారు. సోమవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని జికె కాలనీలో కాలనీ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని విగ్రహంగా దగ్గర ఆమె ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గణేష్ మండపాల దగ్గర విద్యుత్తు అలంకరణలు కోసం వేసిన విద్యుత్తు సరఫరా తీగలలో షాక్ వచ్చే విదంగా లేకుండా చూసుకోవలన్నారు. మండపాలలో పూజలు చేసే సమయంలో చిన్న పిల్లలు కరెంటు తీగులు లాకుండా జాగ్రత్తలు పడాలని ఆమె చెప్పారు. రాత్రి సమయాలలో విగ్రహ మండపాలలో యువకులు పడుకొని లడ్డులు చోరీకి కాకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. విగ్రహాల నిమజ్జన సమయంలో పెద్ద విగ్రహాలు తరలించేటపుడు ట్రాలీ మీదకు ఎత్తే సమయంలో అనుభవజ్ఞుల చెప్పే జాగ్రత్తలను పాటించాలని ఆమె సూచించారు. వాహనాలు కదిలికల సమయంలో నృత్యాలు చేసే వారు ఎప్పటికప్పుడు వాహన చక్రాలు దగ్గరకు రాకుండా దూరంగా ఉండాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షడు మధుసూదన్‌రెడ్డి, నాయకులు కె శ్రీనివాస్, శంకర్ రావు, బాబురావు, కృష్ణారావు నాయకులు పాల్గోన్నారు.

ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం

మల్కాజిగిరి: ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేసినందుకు మల్కాజిగిరిలో బీజేపీ ఓబీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం సోమవారం నిర్వహించారు. ఓబీసీ సెల్ మోర్చా కన్వీనర్ రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డి.వెంకటేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నాయకులు ఆర్‌కే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస ముదిరాజ్, రాజ్యలక్ష్మి, సదానంద్ గౌడ్, మనోజ్, పాండు, పర్వతాజు, సునీల్‌యాదవ్, రాకేష్, రఘు పాల్గొన్నారు.


ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నేతలు

రాజీవ్‌నగర్‌కాలనీ కార్పొరేటర్ పర్యటన


సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబితాకిషోర్

వెంకటాపురం : వర్షకాలం వచ్చిన ప్రతి సారి రాజీవ్‌నగర్‌కాలనీలో వరదనీరు కాలనీలోని ఇళ్లలోకి రావడం జరుగుతుందని, డ్రైనేజీ పైప్‌లైన్ కొత్తగా వేయడం ద్వారనే శాశ్వత పరిష్కారం లబిస్తుందని వెంకటాపురం కార్పొరేటర్ సబితాకిషోర్ అన్నారు. సోమవారం వెంకటాపురం డివిజన్ పరిదిలోని రాజీవ్‌నగర్‌లో స్థానిక కాలనీవాసులతో కలసి పర్యటించారు. అక్కడ వారు ఎదుర్కుంటున్న సమస్యలను తెలుసుకున్నారు. కాలనీ పైనుండి వస్తున్న మురుగునీరు కాలనీలోని ఇళ్లమద్య అగిపోవడంతోనే సమస్య ఉందని స్థానికులు తెలిపారు. మురుగునీరు బయటకు వెళ్లకుండా రొడ్డు మద్యలో అడ్డుగోడ ఉందని దానివల్ల వర్షపునీరు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని కాలనీవాసులు కార్పొరేటర్‌కు సమస్యను వివరించారు. వరదనీరు ఇక్కడ ఆగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకుంటానని, అడ్డుగోడ కట్టిన బిల్డర్‌తో మాట్లాడి శాశ్వత పరిష్కారం ధిశగా చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు హామిఇచ్చారు. డ్రైనేజీ పైప్‌లైన్ పూర్తయిన తరువాతనే రోడ్డు మరమత్తులు కూడ పూర్తి చేస్తానని తెలిపారు. ఈపర్యటనలో కాలనీవాసులు మొసిన్,అప్జల్,గఫార్,తయ్యుమ్, ఫరిద్ తదితరులు పాల్గొన్నారు.



మోమిన్‌పేటలో నిలిచిన ఆర్టీసీ బస్సులు

ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో సౌకర్యాలు కల్పించాలని

జేఏసీ నాయకుల ధర్నా

- మూడు గంటలు నిలిచిన బస్సులు
- అధికారులు రావాలని జేఏసీ నాయకుల పట్టు
- దిగివచ్చిన ఆర్టీసీ అధికారులు

మోమిన్‌పేట : వికారాబాద్-సదాశివపేట రోడ్డు మార్గంలో ఆర్టీసీ డిపోకు ప్రధాన ఆధాయ వనరులు తీసుకువచ్చే మోమిన్‌పేట బస్‌స్టేషన్‌లో ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని అఖిలపక్ష జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బస్‌స్టేషన్‌లో సమస్యల పరిష్కారానికి ఆల్ పార్టీ జేఏసీ, కులవృత్తులు, యువజన సంఘాల ఆధ్వర్యంలో బస్సుల బంద్‌పై ధర్నా చేపట్టారు. ఆరు నెలలుగా సమస్యలు పరిష్కరిస్తామని ఆర్టీసీ అధికారులు మభ్యపెడుతూనే ఉన్నారు. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ప్రతినిత్యం ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్న కనీస సౌకర్యాలు ఎందుకు కల్పించడం లేదని ప్రశ్నించారు. అధికారుల హామీలు వెంటనే అమలు చేయాలని లేదంటే ఆందోళన చేస్తామని ముందుగా చెప్పినా స్పందించకపోవడంలో అంతర్యమేమిటని జేఏసీ నాయకులు ఎత్తిచూపారు. ప్రభుత్వ అధికారులు వచ్చే వరకు ధర్నా విరమించేది లేదని జేఏసీ నాయకులు పట్టుబట్టారు. దీంతో మూడు గంటల పాటు జేఏసీ నాయకులు ఆర్టీసీ బస్సులను బస్‌స్టేషన్‌లోకి తీసుకువెళ్లి నిలిపివేసారు. సమస్య తీవ్రమవడంతో ఆర్టీసీ ఉన్నతాధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఆర్టీసీ డీవీఎం భవానీప్రసాద్, వికారాబాద్ డిపో మేనేజర్ హరి వెంటనే మోమిన్‌పేట బస్‌స్టేషన్‌కు చేరుకుని జేఏసీ నాయకులతో చర్చలు జరిపారు. ప్రయాణికులకు అవసరమైన కనీస సౌకర్యాలను కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. యుద్ధప్రాతిపదికన వెంటనే పనులు ప్రారంభిస్తామని బస్సులను వదిలి ధర్నా విరమించాలని ఆర్టీసీ అధికారులు జేఏసీ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు సిరాజుద్దిన్, వెంకట్, నర్సిములు, సుభాష్‌గౌడ్, నారాయణ, ప్రభాకర్‌రెడ్డి, పర్మయ్య, మాణెయ్య, చంద్రకాంత్, శంభారెడ్డి, నాజర్, హఫీజ్‌ఖాన్, దాస్‌లు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 64 ఫిర్యాదులు



ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ దివ్య

తాండూరు : తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ దివ్య, సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్‌లు పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణిలో జిల్లా, నియోజకవర్గ అధికారులు పాల్గొన్నారు. ఒకవైపు వర్షం పడుతున్నప్పటికీ ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు ప్రజలు సబ్ కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. బషీరాబాద్ మండలం ఎక్మాయి, కొర్విచెడ్, క్యాద్గీర్, జీవన్గి, నావల్గ గ్రామాలకు చెందిన దళిత, గిరిజన, వడ్డెర, బలహీన వర్గాలకు చెందిన గని కార్మికులు తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ ఎం.రమేష్, బషీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు ఎం.రోహిత్, పార్టీ సీనియర్ నాయకులు ఎం.నరేష్, ధారాసింగ్, ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, హేమం త్‌లు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

నిత్యావసర సరుకులు సక్రమంగా అందేలా చర్యలు

వికారాబాద్ రూరల్ : ప్రజా పంపిణీ వ్యవస్థలో ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆహార సలహా సంఘం సమావేశంలో ఆమె మాట్లాడుతూ, జిల్లాలో 45 అంగన్‌వాడీ కేంద్రాలకు చిరుధాన్యాలను అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఈపాస్ యంత్రాలను ప్రవేశపెట్టామని, ఈ విధానం జిల్లాలో సమర్ధవంతంగా అమలవుతోందని చెప్పారు. వికారాబాద్ ఎమ్మెల్యే బి.సంజీవరావు మాట్లాడుతూ, గ్రామాల్లో రేషన్‌కార్డులు ఉన్నవారికి నిత్యావసర సరుకులు సరిగా అందడం లేదన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ, గ్రామాల్లో ఈపాస్ యంత్రాలు పనిచేయడంలో నెట్‌వర్క్ సమస్య ఉత్పన్నమవుతోందని, కొన్ని కార్డులలో నలుగురు పేర్లు ఉన్నా కూడా ఇద్దరికి రేషన్ అందుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, డీఆర్వో సంధ్యారాణి, డీసీఎస్‌వో పద్మజ, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్లు, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

క్లిక్ చేస్తే 'పొదుపు'

● మహిళా సంఘాల చేతికి ట్యాబ్‌లు ● ఆన్‌లైన్‌లో పొదుపు సంఘాలు..! ● పారదర్శకతను పెంచేందుకు సెర్ప్ కసరత్తు

పరిగి : గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ(సెర్ప్) పరిధిలోని కొనసాగుతున్న మహిళల స్వయం సహాయక సంఘాలను మరింతా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ సంఘాల లావాదేవీలను ఆన్‌లైన్ విధానం అమలుచేసేందుకు శ్రీకారం చుడుతోంది. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న మహిళల సమాచారాన్ని, వారికి ఆర్థిక లావాదేవీలన్నింటిని ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లతో నమోదుచేసి పారదర్శకంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈమేరకు స్వయం సహాయక సంఘాలకు ట్యాబ్‌లు అందించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఇప్పటికే చర్యలు ప్రారంభించింది. సెర్ప్ ఆధ్వర్యంలో ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి కార్యకలాపాలను నిర్వహించనుంది. ఇప్పటివరకు సెల్‌ఫోన్‌లో సంఘం పొదుపు, లావాదేవీలను నిర్వహించిన గ్రామ సమాఖ్య సంఘాల ప్రతినిధులు, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్లకు ట్యాబ్‌లు అందించేందుకు ఆ శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. ఒక్క క్లిక్‌తో సమస్త సమాచారం తెలియజేసేందుకు సిద్ధం చేస్తున్నారు. మహిళా సంఘాల్లోని సభ్యులు, సెర్ప్ సిబ్బందిల మధ్య రోజువారీ లావాదేవీలు, పనితీరుపై ప్రొగ్రెస్ నివేదికలు ఎప్పటికప్పుడు సర్వర్‌కు అనుసంధానం చేసేవిధంగా ఉంటుందని పేర్కొంటున్నారు.



మహిళ సంఘాల సభ్యులు (ఫైల్)

పారదర్శకతను పెంచేందుకే..

వికారాబాద్ జిల్లాలోని 18 మండలాల్లో 14,900 స్వయం సహాయక సంఘాలు కొనసాగుతున్నాయి. వీటి పరిధిలోని 1,78,800ల మంది సభ్యులుగా ఉన్నారు. జిల్లాలో 367 గ్రామ పంచాయతీల పరిధిలో 666 గ్రామ సమాఖ్య సంఘాలు(వీవోలు) ఉన్నాయి. ఈ గ్రామాల్లోని మహిళ సభ్యుల ఆర్థిక కార్యకలాపాలను సీసీ నిర్వహిస్తున్నారు. వీరంతా ప్రస్తుతం నోట్ బుక్స్, సెల్‌ఫోన్‌ల ద్వారా మహిళల వివరాలను సేకరిస్తుండడంతో కొన్ని సందర్భాల్లో లెక్కల్లో తేడాలు వస్తున్నాయి. గ్రామాల్లోకి వెళ్లి వచ్చిన తర్వాత కార్యాలయాల్లో అప్పగించే రికార్డుల్లో తప్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ సమస్య నుంచి బయటపడేందుకు మహిళా సంఘాల విధులు, ఆర్థిక విషయాలను ఆన్‌లైన్‌లోనే నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందులో భాగంగా గ్రామ సమాఖ్య సంఘాలు, సీసీలకు ట్యాబ్‌లను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ కలిగిన ట్యాబ్‌లను వీవోలు, సీసీలకు అందజేసి సమగ్ర సమాచారాన్ని ఆయా ట్యాబ్‌ల్లో అప్‌లోడ్ చేయనున్నారు. జిల్లాలోని వీవోలు, సీసీలకు ట్యాబ్‌లు అందించేందుకు డీఆర్‌డీవో, సెర్ప్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.



ప్రతిపాదనలు పంపించాం..

ఆర్థిక లావాదేవీలు, పొదపు కార్యకలాపాల దృష్ట్యా మహిళా సంఘాలకు ట్యాబ్‌లను ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటిపై ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. త్వరలో వీవోలు, సీసీలకు త్వరలో ట్యాబ్‌లను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ట్యాబ్‌లతో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- బాలరాజ్, ఏరియా కో-ఆర్డినేటర్

సీపీఎస్ రద్దుకు మరో ఉద్యమం

- సెప్టెంబరు 1న పెన్షన్ టెన్షన్
- మాస్ సీఎల్ తీసుకుంటున్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు
- మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు

వికారాబాద్ (ఫీచర్స్) : ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో ప్రస్తుతం సెప్టెంబరు 1వ తేదీ హాట్‌టాపిక్‌గా మారింది. ఏ ఇద్దరు ఉద్యోగులు కలిసినా ప్రధానంగా దీని గురించే చర్చ జరుగుతోంది. కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను(సీపీఎస్) రద్దుచేసి పాత పెన్షన్ సిస్టం (ఓపీఎస్)ను అమలు చేయాలనే డిమాండ్‌తో ఆ రోజును ఖిలాఫత్ దివస్‌గా పాటించాలంటూ తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్(టీఎస్‌సీపీఎస్ఈఏ) పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు మూకుమ్మడిగా మాస్ క్యాజువల్ లీవ్(సీఎల్) పెట్టి మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సంఘ నాయకులు సూచించారు. జిల్లాలో ఇప్పటికే పలువురు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ పైస్థాయి అధికారులకు సెలవు పత్రాలను అందజేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఈ ఆందోళనకు మద్దతు పలికాయి. ఒకేసారి వేలాది ఉద్యోగులు మాస్ సీఎల్ తీసుకుంటున్న కారణంగా ఆ రోజున ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు స్థంభించనున్నాయి. ఈ కారణంగా ప్రస్తుతం ఎక్కడ చూసినా ఇదే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో అసలు సీపీఎస్ అంటే ఏమిటి, ఉద్యోగులు దీనిని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు, సీపీఎస్ ఉద్యోగులను భయపెడుతున్న అంశాలేమిటి, పాత పెన్షన్ విధానానికి, సీపీఎస్‌కు గల తేడాలేమిటి.. తదితర వివరాలతో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

సీపీఎస్ వద్దే వద్దంటున్న ఉద్యోగులు

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం.. సంక్షిప్తంగా సీపీఎస్. దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగుల్లో తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్న పథకమిది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ మీద పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించడానికి గతంలో ఉన్న ఓల్డ్ పెన్షన్ స్కీం(ఓపీఎస్) విధానాన్ని రద్దుచేసి 2004లో సీపీఎస్ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. రిటైర్డ్ ఉద్యోగులకు అందించే పింఛన్లు ఖజానాకు భారంగా మారుతున్నాయని భావించిన కేంద్ర ప్రభుత్వం 2004 జనవరి నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.

సీపీఎస్‌పై వ్యతిరేకత ఎందుకంటే..

సీపీఎస్ విధానంలో ఉద్యోగుల జీతం నుంచి ప్రతి నెలా 10శాతం కోత విధించి మళ్లీ అంతే మొత్తాన్ని ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంటుగా సమకూర్చి ఏడాది చివరలో ఉద్యోగుల సీపీఎస్ ఖాతాల్లో జమ చేస్తుంది. ఇలా జమ చేసిన మొత్తం సొమ్ములో 60శాతాన్ని ఉద్యోగి పదవీ విరమణ అనంతరం చెల్లిస్తారు. మిగిలిన 40 శాతం ఎల్‌ఐసీ లాంటి బీమా సంస్థలు, ఇతర కార్పొరేట్ సంస్థల్లో జమ చేస్తారు. ఆ సంస్థలు ఈ మొత్తాన్ని షేర్ మార్కెట్‌ల్లో పెట్టుబడి పెట్టి లాభ, నష్టాలకు అనుగుణంగా పదవీ విరమణ అనంతరం వాటిని పింఛన్ల రూపంలో ఉద్యోగులకు చెల్లిస్తాయి.

సీపీఎస్‌పై ఉద్యోగుల్లో ఎన్నో అనుమానాలు

సీపీఎస్ విధానంలో ఉద్యోగి సర్వీసులో చేరగానే అతడికి పర్మనెంట్ అకౌంట్ నంబర్(ప్రాన్) కేటాయిస్తారు. ఈ ఖాతా నిర్వహణ ముంబై కేంద్రంగా పనిచేసే ఎన్ఎస్‌డీఎల్ అనే సంస్థ నిర్వహిస్తుంది. అందువల్ల ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ముంబైకి వెళ్లి నివృత్తి చేసుకోవాల్సిందే. ఇది ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఇక సబ్ ట్రెజరీల ద్వారా ప్రతి నెలా వేతనంలో కోత విధించిన 10శాతం డబ్బులు తమ ఖాతాలో జమవుతున్నాయా లేదా, ఒకవేళ జమ అయితే నిర్దేశిత గడువులో ఎంత మేర జమ అయిందనే విషయాలపై ఉద్యోగులకు ఎలాంటి సమాచారం ఉండడం లేదు. అంతేకాకుండా ఉద్యోగి పదవీ విరమణకు ముందే మరణిస్తే ఎలాంటి బెనిఫిట్స్ అందేవి కాదు.

పాత విధానంలో అయితే..

పాత విధానంలో అయితే ఉద్యోగి పదవీ విరమణ రోజున తీసుకునే వేతనాన్ని పరిగణనలోకి తీసుకుని జీవితాంతం పింఛన్ చెల్లిస్తారు. పింఛనుదారుడు మరణిస్తే అతడిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు (భార్య లేదా భర్త) పింఛను చెల్లించే అవకాశం పాత విధానంలో ఉండేది.

పాత, కొత్త పింఛన్ విధానాల్లో తేడాలు..

పాత పింఛన్ విధానంలో పదవీ విరమణ అనంతరం ఉద్యోగికి గరిష్ఠంగా రూ.12లక్షల వరకు గ్రాట్యుటీ చెల్లిస్తారు. సీపీఎస్ విధానంలో గ్రాట్యుటీ వర్తించదు. పాత పింఛన్ విధానంలో ఉన్న ఉద్యోగులకు గృహ నిర్మాణం, వైద్య ఖర్చులు, పిల్లల ఉన్నత చదువులకు పీఎఫ్ ఖాతా నుంచి మూడింట రెండొంతులు తీసుకునే అవకాశం ఉండేది.

జిల్లా వ్యాప్తంగా 3లక్షల మందికి బతుకమ్మ చీరలు

రేషన్‌కార్డు ఉన్నవారికే చీరలు

జిల్లా కలెక్టర్ దివ్య

తాండూరు : వికారాబాద్ జిల్లాలో 3లక్షల మంది మహిళలకు బతుకమ్మ చీరలను ఈనెల 18, 19, 20వ తేదీల్లో కుల, మతాలకతీతంగా పంపిణీ చేస్తామని కలెక్టర్ దివ్య చెప్పారు. సోమవారం తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రేషన్‌కార్డులు కలిగిన వారికి చీరలు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామంలో చీరల స్టోరేజీకి భవనాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. 18ఏళ్లు పైబడిన మహిళలను ఫుడ్ సెక్యూరిటీకార్డు ఆధారంగా 3లక్షల మంది ఉన్నట్లు అంచనా వేశామని తెలిపారు. హరితహారం కార్యక్రమం కింద ఇప్పటివరకు 46 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా రైతులకు టేకు మొక్కలను పంపిణీ చేశామని పేర్కొన్నారు. రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని పెద్దేముల్, కొడంగల్, పూడూరు, వికారాబాద్, కోట్‌పల్లి మండలాల్లో పెట్టుకున్నామని, 10,954 గొర్రెల యూనిట్లు లక్ష్యంగా ఉందని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి తప్పనిసరిగా మట్టి వినాయకుల నే ప్రతిష్టించాలని ఖచ్చితమైన ఆదేశాలిస్తామని పేర్కొన్నారు. నిమజ్జనం ఏర్పాట్ల పర్యవేక్షణకు ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సందీప్ కుమార్, డీఆర్‌డీఏ పీడీ జాన్సన్ ఉన్నారు.

సీఐ భాస్కర్‌రెడ్డికి సన్మానం

శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని వినాయకుడి మండపంలో శామీర్‌పేట సీఐ భాస్కర్‌రెడ్డికి టీఆర్ఎస్ సీనీయర్ నాయకుడు తాళ్ల జగదీష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిమజ్జన వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలన్నారు.

- శామీర్‌పేట





పెద్ద చెరువులో వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న ఎంపీపీ, అధికారులు

ఘనంగా వినాయక నిమజ్జనం

శామీర్‌పేట : మండల పరిధిలోని పెద్ద చెరువులో వినాయక నిమజ్జనాలను ఎంపీపీ చంద్రశేఖర్‌యాదవ్ ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా ఎంపీపీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనాలను నిర్వహించేందుకు పెద్ద క్రేన్‌లను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మహేందర్, అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఏఈ నర్సయ్య



నిమజ్జన ఏర్పాట్లను పరిశీస్తున్న ఏఈ

మేడ్చల్ రూరల్ : మేడ్చల్ పెద్ద చెరువు కట్టపై నిమజ్జన ఏర్పాట్లను సోమవారం సాగు నీటిపారుదల శాఖ ఏఈ నర్సయ్య పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్వంగా నర్సయ్య తెలిపారు. శేఖర్‌గౌడ్, నర్సింహారెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి ప్రత్యేక పూజలు

మేడ్చల్ : మేడ్చల్‌లో వినాయక నవ రాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. మండలంలోని డబిల్‌పూర్ గ్రామంలో సర్పంచ్ రాజమల్లారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వి.భాగ్యారెడ్డి, రామోదర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డిలతో పాటు గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



వినాయకుడికి పూజలు చేసిన సర్పంచ్

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని

ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో మహాధర్నా

మేడ్చల్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంటు, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయం ఎదటు సోమవారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున విద్యార్థులు మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బ్రతుకులు మారతాయనుకున్న ప్రజలకు నిరాశే మిగిలిందన్నారు. విద్యార్థుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య, ఇంటికో ఉద్యోగం, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవేమి ఇప్పటివరకు రాలేదన్నారు. చండి యాగాలకు బడ్జెట్ కేటాయించే ముఖ్యమంత్రికి బంగారు తెలంగాణాలో భాగస్వాములయ్యే విద్యార్థులకు బడ్జెట్ కేటాయించి స్కాలర్‌షిప్స్ ఇవ్వడం తెలియదా అని ప్రశ్నించారు. తిరిగి మళ్లీ వచ్చే ఎన్నికలో ముఖ్యమంత్రి అవ్వాలనే ఆలోచనే తప్ప ప్రజలపై ఎటువంటి ప్రేమలేదని ఆరోపించారు. ఇప్పటికైనా స్కాలర్‌షిప్పులు విడుదల చేయకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎండీవో దేవసహాయంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నర్సింగ్‌రావు, పవన్‌కళ్యాణ్, బాలకిరణ్, సద్దాం, నర్సింహ, ప్రశాంత్, సాయినాద్, సాయి చరణ్, శ్రావణి, ప్రవలిక, పల్లవి తదితరులు పాల్గొన్నారు.



ఎండీవోకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

ప్రజాదర్బార్‌లో ఒకే ఒక్కడు..



ప్రజాదర్బార్‌కు హాజరైన సూపరింటెండెంట్ శివానందం

మేడ్చల్ : ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ పట్ల అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. సోమవారం మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌కు మండల పరిషత్ సూపరింటెండెంట్ శివానందం ఒక్కరే హాజరై ఫిర్యాదులు స్వీకరించారు. 12 గంటలకు మండల పరిషత్ కార్యాలయం వద్ద విద్యార్థులు ఉపకార వేతనాలపై పెద్దఎత్తున ఆందోళన చేపట్టడంతో సమాచారం అందుకున్న ఎండీవో దేవసహాయం, తహసీల్దార్ విష్ణువర్ధన్‌రెడ్డి వెంటనే ప్రజాదర్బార్‌కు విచ్చేశారు. ఆ తర్వాత ఈవోఆర్‌డీ రమేశ్‌తో పాటు పలువురు కార్యదర్శులు నిదానంగా ప్రజాదర్బార్‌కు రావడం కనిపించింది. కలెక్టర్ సైతం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదర్బార్‌లో పాల్గొంటూ ఫిర్యాదులు స్వీకరిస్తుండగా స్థానిక అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల మండల ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ పట్ల అధికారుల నిర్లక్ష్యం తగదని ప్రజలు అంటున్నారు. కాగా సోమవారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో రెండు ఫిర్యాదులు అందినట్లు మండల పరిషత్ అధికారులు తెలిపారు. ఉపకారవేతనాల సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒక ఫిర్యాదు, కండ్లకోయలో జరుగుతున్న రెండు అక్రమ కట్టడాలను నిలిపివేయాలని కోరుతూ ఆదే గ్రామానికి చెందిన హరిబాబు మరో ఫిర్యాదు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు.

'కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేసి పాదయాత్ర చేపట్టాలి'

మేడ్చల్ : జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేయాలంటూ మేడ్చల్ జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో పాదయాత్రపై టీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుధాకర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉంటూ టీఆర్ఎస్, బీజేపీ, సీపీఐ తదితర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలు పెట్టి మేడ్చల్ నుంచి సీఎం కార్యాలయం వరకు పాదయాత్ర చేపట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సుధాకర్‌రెడ్డి మొదట కాంగ్రెస్‌పార్టీకి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న మేడ్చల్ పేరును అబాసుపాలు చేయవద్దని వారు కోరారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాస్కర్‌యాదవ్, శేఖర్ గౌడ్, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సంబరాలు..

మేడ్చల్ రూరల్ : ఏపీలో నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఘన విజయం సాదించడంతో సోమవారం మేడ్చల్‌లో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ మేడ్చల్ పట్టణ అధ్యక్షులు చేప రాజు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టపాసులు పేల్చి, మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణాలో టీడీపీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిన్న నర్సింహ్మాముదిరాజ్, రంజిత్‌ముదిరాజ్, చంద్రారెడ్డి, శివ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ సంబరాలు చేసుకుంటున్న టీడీపీ నాయకులు



ఆర్ఐకి వినతిపత్రం అందజేస్తున్న విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

తెలంగాణ విమోచనా దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి : బీజేపీ

శామీర్‌పేట రూరల్ : తెలంగాణ విమోచన దినోత్సవాన్ని (సెప్టెంబర్ 17) రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బీజేపీ మండల శాఖ అధ్యక్షుడి ఆధ్వర్యంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మాటల గారడి చేస్తున్నారని అన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలనీ, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, వైస్ ఎంపీపీ హృదయ్‌కుమార్, నాయకులు ఈశ్వర్‌గౌడ్, మాధవరెడ్డి, ఎన్.శ్రీనివాస్, నాగరాజు చారి, మలక్‌పేట సర్పంచ్ వెంకటేష్, జి.వెంకటేష్, జాం సుధాకర్, ఎల్లమయ్య, వినోద్‌కుమార్, దయాకర్, అశోక్, యాదగిరి, మల్లేష్‌యాదవ్, నర్సింగరావు, సత్యనారాయణ, గణేష్, వివేకానంద, హరిమోహన్‌రెడ్డి, మచ్చేందర్‌రెడ్డి, భూపాల్, యాదిరెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో సెంట్‌క్లారెట్ స్కూల్‌కు అవార్డుల పంట



రాష్ట్రస్థాయి ఇంటర్‌స్కూల్ కరాటే పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

మేడ్చల్ : రాష్ట్రస్థాయి ఇంటర్‌స్కూల్ కరాటేలో పోటీల్లో మేడ్చల్‌కు చెందిన అన్వేష్‌రెడ్డి గోల్డ్‌మెడల్ సాధించాడు. ఇండియన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో నిర్వహించిన కరాటే పోటీల్లో అండర్ - 12లో మేడ్చల్ పట్టణం సెంట్‌క్లారెట్ పాఠశాలకు చెందిన 5వ తరగతి విద్యార్థి సిహెచ్.అన్వేష్‌రెడ్డి గ్రూపు ఏలో గోల్డ్‌మెడల్ సాధించాడు. అదేవిధంగా ఆర్.లక్ష్మీనరసింహ బ్రౌన్ మెడల్, గ్రూపు డీలో కె.సాహిత్ గోల్డ్ మెడల్ సాధించగా అండర్- 10 విభాగం గ్రూపు బీలో అజిత్ గోల్డ్ మెడల్, గ్రూపు సీలో వి.విశాల్‌లు గోల్డ్‌మెడల్ సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సోమవారం పాఠశాల యాజమాన్యం, మాస్టర్స్ సాయికుమార్, ఎండీ షాబుద్దీన్ అభినందించింది.

'పాదయాత్రను విజయవంతం చేయాలి'

మేడ్చల్ రూరల్ : మేడ్చల్‌లో జిల్లా కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 31న తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని మేడ్చల్ జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పాతూరి సుధాకర్‌రెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం పాదయాత్ర పోస్టర్‌ను మేడ్చల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 31న మేడ్చల్ నుంచి సీఎం క్యాంపు కార్యాలయానికి తలపెట్టిన పాదయాత్రకు మద్దతుగా నేడు మేడ్చల్‌లో మానవహారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు తరలివచ్చి మద్దతు తెలపాలని ఆయన కోరారు.

న్యాయం చేయండి

● ప్రగతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ఆందోళనకారులు

కీసర రూరల్: మా ఇంటి స్థలాలు మాకే కేటాయించాలని కుందన్ పల్లి ప్రగతినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కలెక్టరేట్ ఆవరణలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. మహిళలు, పురుషులు కలిసి దాదాపు 100 మంది కలెక్టరేట్ ఆవరణలో బైఠాయించి ధర్నాలో పాల్గొన్నారు. మాకు న్యాయం చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వారి ఆవేదనను వెళ్లగక్కారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీసర మండలం, గోదుమకుంట గ్రామపంచాయతీ పరిధిలోని కుందన్‌పల్లి గ్రామంలోని సర్వేనెంబర్152/ఎ, 153/ఎ, 153/ఎ/1 153/బి, 154/1 లల్లో గతంలో రియల్ ఎస్టేట్ వాపారులు లైఅవుట్ చేసి ప్లాట్లను విక్రయించారని తెలిపారు. అందులో నిరుపేదలమైన మేము కూడబెట్టిన డబ్బులతో ప్లాట్లను కొనుగోలు చేశామని తెలిపారు. ప్రస్థుతం ఈ స్థలం డబుల్ బెడ్‌రూంలకు కేటాయించామని, వెంటనే ఖాళీ చేయాలని రెవెన్యూ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మరోమారు పరిశీలించి తమకు న్యాయం చేయాలని కోరుతూ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నవీన్, నర్సింహచారి, రామాచారి, జయరాం, ఎం.నరేష్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన టీఎస్‌పీఎస్‌సీ పరీక్షలు

ఘట్‌కేసర్ రూరల్: మండలంలో టీఎస్పీఎస్‌సీ పరీక్షలు (ఏఈఈ) మూడవ పేపర్ రెండవ రోజు సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని ఏదులాబాద్‌లో గల కృష్ణమూర్తి ఇంజనీరింగ్ కళాశాల, మెగా కళాశాల, అవుశాపూర్ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల, వీబీఐటి కళాశాల, యంనంపేట్ శ్రీనిధి ఇంజనీరింగ్ కళాశాల, చౌదరిగూడలోని ప్రిన్సిటన్ కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం ఆరు పరీక్ష కేంద్రాలలో 5608 మంది అభ్యర్థులకు గాను 2,730 మంది మాత్రమే అభ్యర్థులు హజరై పరీక్షలు రాశారు. పరీక్ష కేంద్రాల పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి లైసన్ అఫీసర్‌గా వ్యవహరించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి: జాక్టో



కలెక్టరేట్‌లో వద్ద నిరసన తెలుపుతున్న జాక్టో నాయకులు

కీసర రూరల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి(జాక్టో) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమవారం జాక్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్ల బ్యాడ్జిలు ధరించి కలెక్టరేట్‌లో నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా ఇరవై వేలు మంది ఉపాధ్యాయ, ఉద్యోగులు సీపీఎస్ విధానంలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. పదవి విరమణ అనంతరం వీరికి భరోసాలేని, భద్రత కరువైన భవిష్యత్తు ఏర్పడబోతున్నందున తీవ్ర ఆందోళన కలుగుతుందన్నారు. అనంతరం ధర్నా పాయింట్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, ఐలయ్య, సిద్దరాములు, మాణిక్యం, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు చేయూత

● కులాల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు
● మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక
● సన్నాహాలు చేస్తున్న జిల్లా యంత్రాంగం

(ఆంధ్రజ్యోతి, మేడ్చల్‌జిల్లా ప్రతినిధి)

వెనుకబడిన కులాల అభివృద్ధికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. బీసీ కార్పొరేషన్, అత్యంత వెనుకబడిన తరగతులు (ఎంబీసీ) కార్పొరేషన్ల ద్వారా చేయూతనందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు జిల్లాల వారీగా వెనుకబడిన కులాలపై సర్వే చేపడుతున్నారు. జిల్లాలో ఎంతమంది ఉద్యోగస్తులు ఉన్నారు? స్వయం ఉపాధిపై ఎంతమంది ఆధారపడ్డారు. చేతివృత్తులను నమ్ముకుని ఉన్న వారెంతమంది అనే సమగ్ర సమచారాన్ని సేకరించేందుకు బీసీ సంక్షేమ శాఖ శాఖ సన్నాహాలు చేస్తున్నారు. ఎంబీసీ కార్పొరేషన్ ద్వారా రజక, నాయిబ్రహ్మణ, ఇతర వెనుకబడిన కులాలకు రుణాలు అందించేందుకు నివేదికను రూపొందిస్తున్నారు. అత్యంత వెనుకబడిన కులాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు గానూ రాష్ట్రంలో ఐదారు జిల్లాలను పైలెట్ ప్రాజెక్టు (ప్రయోగాత్మకంగా) కింద తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ జిల్లాల జాబితాలో మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లాను చేర్చారు. ఎంబీసీ ఛైర్మన్ తాడూరు శ్రీనివాస్ ఈ జిల్లాను చేర్చడంలో కృషి చేశారు. ఈ మేరకు జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో మొత్తం 28లక్షల జనాభా ఉంది. వీరిలో 12.26లక్షల మంది వెనుకబడిన కులాల చెందిన వారు ఉన్నట్టుగా గుర్తించారు. 2011 జనాభా లెక్క ప్రకారం జిల్లా వ్యాప్తంగా 26లక్షల వరకు ఉన్నారు. వేలాది మంది చేతివృత్తులపై ఆధారపడి జీవనం గడుపుతున్నారు. దాదాపు 500వరకు పలు కులాలకు సంబంధించిన సంఘాలు బీసీ సంక్షేమ శాఖలో రిజిస్ట్రేషన్ అయి ఉన్నాయి. కులాల వారీగా అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. బీసీల్లో చేతివృత్తులపై ఎంతమంది ఆధారపడి జీవనం గడిస్తున్నారు అనే సమగ్ర సమాచారాన్ని సేకరిస్తున్నారు. జిల్లా నగరానికి చేరువలో ఉండటంతో...రజకులు పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పలు విద్యా సంస్థల విద్యార్థుల బట్టలతో పాటు పలు కుటుంబాలకు చెందిన బట్టలను తీసుకొొచ్చి ఉతుకుతారు. వీరంతా కూడా చెరువులు, కుంటలు, దోభీఘాట్‌ల వద్ద బండలపై ఉతుకుతున్నారు. వీరికి బట్టలు ఉతికేందుకు అత్యాధునికమైన మిషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. నగరం రోజురోజుకు విస్తరిస్తుండటంతో పల్లెపల్లెలో హేర్ కటింగ్ షాపులు పెరిగిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లోని షాపుల్లో అత్యధునికమైన మిషన్లు లేకపోవడంతో నగరానికి వెళ్లి హేర్ కటింగ్‌ను చేయించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లోన్ని నాయిబ్రహ్మణులకు కూడా ఆధునిక మిషన్లను అందించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది. జిల్లాలో 51 మత్స్య కార్మిక సంఘాలు ఉన్నాయి. చెరువుల్లో చేపలు వదిలి, వాటిని ద్వారానే జీవనం గడిస్తున్నవారు ఉన్నారు. వీరికి పలు సౌకర్యాలు కల్పిచేందుకు ప్రణాళికను రూపొందిస్తుంది. జిల్లాలోని కీసర, ఘట్‌కేసర్, మేడ్చల్, శామీర్‌పేట్, దుండిగల్‌గండిమైసమ్మ, కుత్బుల్లాపూర్ మండలాల్లో గౌడ సంఘాలు ఉన్నాయి. మోకు(చెట్టు ఎక్కేందుకు వాడే తాళ్లు) జారీ పోతుండటంతో ప్రమాదాలకు గురవుతున్నారు. చెట్లు ఎక్కేందుకు గానూ నూతనంగా మిషన్లను అందించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. చేతివృత్తి దారులకు అత్యాధునికమైన మిషన్లను అందించేందుకు చర్యలు తీసుకుంటుంది. అడవులు, గుట్టలు, పుట్టల వెంట తిరుగుతున్న వారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గొర్రెల, మేకల కాపరులకు స్వయం ఉపాధి అందించేందుకు 18సంవత్సరాలు నిండి అసక్తి ఉన్నవారందరికీ రూ.1.25లక్షల యూనిట్‌తో 20గొర్రెల, ఒక పొట్టేలు ఇవ్వాలని నిర్ణయించింది. జిల్లాలో దాదాపు 20వేల మంది గొల్ల, కురుమల జనాభా ఉన్నట్టుగా అంచనా వేశారు. ఇందులో ఐదువేల మంది గొర్రెలు, మేకలపై ఆధారపడి జీవనం గడుపుతున్నారు. మొత్తం 69వరకు గొర్రెల, మేకల సంఘాలు రిజిష్టర్ అయ్యాయి. ఈ సంఘాల్లో 5726 మంది సభ్యులు ఉన్నారు. గొర్రెల యూనిట్‌కావాలని జిల్లా వ్యాప్తంగా 5667మంది సభ్యులు దరఖాస్తు చేసుకున్నారు. మొదటిదశలో 2945మంది సభ్యులకు మంజూరు చేయాలని జిల్లా యంత్రాంగం ప్రభుత్వానికి ప్రతిపాదనలు సిద్ధం చేసింది. 75శాతం సబ్సిడీతో రుణాలు మంజూరు చేయనుంది. ప్రభుత్వం చెల్లిస్తున్న రుణంలో లబ్దిదారుని వాటా కింద 25శాతం చెల్లించాల్సి ఉంటుంది. మిగతా 75శాతం ప్రభుత్వం సబ్సిడీ అందించనుంది. లబ్దిదారుని వాటా రూ.31,250 చెల్లించిన పక్షంలో రూ.93,750 రాయితీ రూపంలో అందిస్తుంది. గొర్రెలు బీమాకు సంబంధించిన డబ్బులను లబ్దిదారులే భరించాల్సి ఉంటుంది. ఈ పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 700మందికి రుణాలు అందించారు. మంజూరైన వారందరికీ రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం వెనుకబడిన కులాలపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగానే మేడ్చల్-మల్కాజ్‌గిరిజిల్లాను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ప్రభుత్వ నిర్ణయంతో వెనుకబడిన తరగతులకు ప్రయోజనం చేకూరనుంది.

ఆ చౌరస్తా ప్రమాదకరం

● అవుశాపూర్ చౌరస్తాలో తరుచుగా ప్రమాదాలు
● కేంద్ర మంత్రి నితిన్ గడ్కీరికి వినతిపత్రం అందజేసిన ఫలితం శూన్యం

ఘట్‌కేసర్ రూరల్: అవుశాపూర్‌లో చౌరస్తా వద్ద బస్సుల కోసం నిలబడాలంటే ఎప్పుడు ఏ వాహనం మీదికి దూసుకోస్తుందోనని భయాందోళనలకు గురవుతున్నారు. కనీసం బస్టాండ్ ఏర్పాటు చేయకుండా రోడ్డుపై బస్సులకు కోసం వేచి ఉండాలంటే చాలా ఇబ్బందులు పడాల్సివస్తుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఉద్యోగం కోసం నగరానికి వెళ్లే వారికి, విద్యార్థులకు, గ్రామస్తులు గ్రామంలోకి అటు ఇటు రోడ్డు దాటాలంటే ప్రాణం అరచేతిలో పెట్టుకుని దాటుతున్నారు. రోడ్డు దాటే సమయంలో ఏ వాహనం వచ్చి తాకుతుందోనని భయపడుతున్నారు. 80 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వచ్చే వాహనాలను దాటి రోడ్డుకు అవతలి వైపుకు వెళ్లాలంటే ప్రయాణికులకు, గ్రామస్తులకు, విద్యార్థులకు నరకప్రాయంగా మారింది. అధికారుల దూరదృష్టి లేక పోవడం వల్ల గ్రామంలో చౌరస్తా ఏర్పాటు చేయడం వల్ల గ్రామస్తులు, ప్రయాణికులు ప్రమాదాల భారిన పడుతున్నారు. దీంతో రాత్రి సమయాలలో రోడ్డు దాటాలన్న, ద్విచక్ర వాహనాలు మలుపు తిప్పాలన్న ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ప్రమాదాల విషయమై పలు మార్లు రోడ్డు నిర్మాణ సంస్థ ప్రతినిధులకు, జాతీయ రహదారుల అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. అంతే కాకుండా ఉపసర్పంచ్ ఏనుగు సుదర్శన్‌రెడ్డి జాతీయ రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి గ్రామంలో జరుగుతున్న ప్రమాదాల గురించి వివరించి వినతిపత్రం అందజేసిన పలితం లేకుండా పోయిందని అవేధన వ్యక్తం చేశారు. చౌరస్తాకు దూరంలో చిన్నపాటి వియుపిని ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. రోడ్డు నిర్మాణ సమయంలో వరద నీరు బయటకు వెళ్లే విధంగా చూడాల్సిన అధికారులు అవేవి పట్టనట్లుగా వ్యవహరించి, సర్వీసు రోడ్డు నిర్మాణం చేయడంతో వరద నీరంతా సర్వీసు రోడ్డులో వచ్చి చేరడం వల్ల వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా జాతీయ రహదారులు అధికారులు చౌరస్తా వద్ద పెద్దఎత్తున వియుపిని ఏర్పాటు చేసి, రోడ్డుకు ఇరువైపుల సెంట్రల్‌లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, ప్రయాణికులు, వాహానాదారులు కోరుతున్నారు.



వర్షంతో రోడ్డుపై నిలిచిన వరద నీరు (ఫైల్‌పోటో)

కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదు



గ్రామంలో జాతీయ రహదారిపై జరుగుతున్న ప్రమాదాల గురించి అనేక సార్లు జాతీయ రహదారుల అధికారులకు, జాతీయ రహదారుల కేంద్ర మంత్రి నితిన్ గడ్కీరికి వినతి పత్రం చేసిన ఫలితం లేదు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. బస్సుల కోసం వేచి ఉండాలన్న ఎప్పుడు ఏ వాహానం వచ్చి ఢీకొడుతుందేమోనని భయమేస్తుంది

- సుదర్శన్‌రెడ్డి, ఉపసర్పంచ్ అవుశాపూర్

రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల నిర్లక్ష్యం



రోడ్డు నిర్మాణ సమయంలో అధికారుల నిర్లక్ష్య వైఖరి నిలుటద్దంలా కనపడుతుంది. అండర్ పాసింగ్ బ్రిడ్జి ఏర్పాటు చేయకుండా రోడ్డుపై చౌరస్తా ఏర్పాటు చేసి రోడ్డు నిర్మాణం సంస్థ చేతులు దులుపుకుంది. కాని రాత్రి సమయంలో సర్వీసు రోడ్డులో ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేయడం వల్ల ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

- శంకర్‌గౌడ్, పంచాయతీ సభ్యుడు

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని దాటుతున్నాం



అవుశాపూర్ చౌరస్తా వద్ద 80 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో వాహనాలు వెళ్తుంటాయి. ఈ క్రమంలో దాటి రోడ్డుకు అవతలి వైపుకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొన్నది. విద్యార్థులు, ఉద్యోగులు, వృద్దులు, మహిళలు రోడ్డు మీద బస్సుల కోసం నిలబడాలంటే భయమేస్తుంది. ఇప్పటికైన అధికారులు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి.

- అనసూయ, పంచాయతీ సభ్యురాలు

ఇబ్రహీంపట్నం, మహేశ్వరం

నియోజకవర్గాలకు సాగునీరు

● రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మహేందర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: డిండి ప్రాజెక్టు శివన్నగూడ ఎత్తిపోతల ద్వారా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం నియోజకవర్గాలకు సాగు నీరు తీసుకు వచ్చి బీడుభూములను సస్యశ్యామలం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి డా.పి.మహేందర్‌రెడ్డి అన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ద్వారా వికారాబాద్ జిల్లాకు సాగు నీరిస్తామని ఆయన అన్నారు. ఇబ్రహీంపట్నంలో సోమవారం జిల్లా స్థాయి మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులకు ఉచిత చేప పిల్లల సరఫరాపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో 3 లక్షల మంది మత్స్యకారుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దీంట్లో బాగంగానే ఉమ్మడి రండారెడ్డి జిల్లాలో 3.40 కోట్ల చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఒక్క రంగారెడ్డి జిల్లాలో కోటి 45 లక్షల చేప పిల్లలు పంపిణీ చేస్తామని అన్నారు. బీసీలు, వృత్తిదారులను ఆర్థికంగా అభివృద్ధిలోకి తేవడానికి బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో 1350 చెరువుల అభివృద్ధి, పునరుద్దరణకోసం 450 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు 150 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా కరువు పరిస్తితులు ఎదుర్కొంటున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మిసన్ కాకతీయ కింద చెరువుల పునరుద్ధరణ, పీడర్ చానళ్ల మరమ్మతులను చేపట్టి వర్షం నీరు నిల్వ ఉండేట్లు పనులు కొనసాగుతున్నాయని అన్నారు. ఇబ్రహీంపట్నం పెద్ద చెరువుకు నీరొచ్చే పెద్దవాగు, పులిందర్‌వాగుల పునరుద్దరణ, అక్కడక్కడ చెక్ డ్యాంల నిర్మాణానికి 15.64 కోట్లతో 36 కిలో మీటర్ల పొడవునా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. పై కాలువల వెంబడి ఉన్న చెరువులను అనుసంధానం చేయడంద్వారా వర్షం నీరు చెరువుల్లోకి నీరు చేరి పంటలు వెల్లివిరుస్తాయని అన్నారు. ఇబ్రహీంపట్నంలో చేపల మార్కెట్‌కు కోటి రూపాయలు మంజూరైనట్లు ఆయన చెప్పారు. పంటల కాలనీల కింద ఇబ్రహీంపట్నం డివిజన్‌ను పైలట్ ప్రాజెక్టు కింద తీసుకున్నందున 37 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని ఇందులో భాగంగానే రైతుల పండించిన పంటలకు మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ఔటర్ రింగు రోడ్డు సమీపంలో మంగల్‌పల్లి దగ్గర 7 కోట్లతో మార్కెట్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చినంగి వెంకటేశం ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్డీవో మదుకర్‌రెడ్డి, మత్స్యశాఖ ఏడీ రాజారాం, ఎంపీపీ నిరంజన్‌రెడ్డి, జెడ్పీటీసీ అయిలయ్య, మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకటరమణారెడ్డి, నగర పంచాయతీ చైర్మెన్ కె.భరత్‌కుమార్, నాస మహదేవ్, నర్సింహ, నాయకులు దూస వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలని వినతి

ఆమనగల్లు: ఆయుష్ శాఖలోని హోమియోపతి, ఆయుర్వేద ఆసుపత్రులలో 30 ఏళ్లుగా కాంట్రాక్ట్ పద్ధతిపై పని చేస్తున్న ఊెగ్యుల రైజ్ చేయాలని ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, ముద్విన్ మండలాల స్వీపర్లు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డిని కోరారు. ఈ మేరకు సోమవారం ఆమనగల్లుకు వచ్చిన ఎమ్మెల్సీకి స్వీపర్ల సంఘం నాయకురాళ్లు నర్సమ్మ, సక్కమ్మ, భారతమ్మలు వినతి పత్రం అందజేశారు.

ఎయిర్‌పోర్ట్‌లో బంగారం పట్టివేత

శంషాబాద్: శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో మళ్లీ బంగారం పట్టుబడింది. నిన్న జరిగిన బంగారం పట్టివేత సంఘటన మరువక ముందే వరుసగా రెండోరోజూ భారీ మొత్తంలో బంగారు నగలు దొరకడం విశేషం. కౌలాలంపూర్ నుంచి వస్తున్న విమానంలో కొందరు ప్రయాణికులు దొంగచాటుగా బంగారం తెస్తున్నట్టు ఇంటలిజెన్స్ కస్టమ్స్ అధికారులకు సమాచారం అందింది. తనిఖీ చేయగా ముగ్గురు ప్రయాణికుల లగేజీల్లో నాలుగు బంగారు గొలుసులు, ఆరు బంగారు కడియాలు లభ్యమయ్యాయి. వీటిని స్వాధీనం చేసుకొని తూకం వేయగా ఒక కిలో 505 గ్రాముల బరువు ఉన్నట్టు తేలింది. ఈ ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్టు చేశారు.

ఎక్కడ చూసినా అవినీతే..

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)/ మహేశ్వరం): రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతే కనిపిస్తుందని అవినీతికి పాల్పడే వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లక తప్పదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో బీజేపీ కిసాన్‌మోర్చా కూరగాయ రైతుల సమస్యలపై 'రైతు పంచాయతీ' కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మురళీధర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తరువాత కూడా రైతు ఆత్మహత్యలు ఉండవనుకంటే ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ఆత్మహత్యలు కొనసాగుతున్నకొద్దీ మీరేమీ చేస్తున్నారనే ప్రశ్న ప్రభుత్వానికి తప్పక ఉంటుందని అన్నారు. తెలంగాణలో ఏడాదికి వేయి మంది రైతులు చనిపోతుంటే బంగారు తెలంగాణ అని ఎలా అంటారని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పదం ప్రచారానికో, నినాదానికో మాత్రమే తప్పా ఆచరణలో జరగడం లేదన్నారు. ఐటీ కంపెనీలతో బంగారు తెలంగాణ రాదు.. మనిషికి అన్నం పెట్టే రైతుకు అండగా ఉన్ననాడే దేశం బాగుంటుందన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం ఎప్పటికీ బాగుపడదని అన్నారు. తెలంగాణ గడ్డ నడుస్తుందంటే టీఆర్ఎస్ ప్రభుత్వం వలన కాదని రైతువల్లేనన్నారు. ధర్మరాజు వారసులు ఎవరైనా ఉన్నారంటే వారు రైతులేనన్నారు. రైతుల్లోనే ధర్మం ఉందని అలాంటి రైతును నిర్లక్ష్యం చేస్తే ఫలితం అనుభవించాల్సి ఉంటుందన్నారు. రైతే ప్రాణం అని భావించే బీజేపీ పార్టీ వారి తరుపునే పోరాడుతుందన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం రంగారెడ్డిజిల్లాలో ప్రయోగాత్మకంగా రైతు హెల్ఫ్‌లైన్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. రైతులు తమకు సమస్య వస్తే ఈ హెల్ఫ్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం అడగవచ్చని రైతులందరికీ బీజేపీ అండగా ఉంటుందన్నారు. రైతు సమస్యలు పరిష్కరించకుంటే మేము అధికారంలోకి వచ్చిన తరువాత పరిష్కరిస్తామన్నారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వెజిటబుల్ హాబ్‌ను ఏర్పాటు చేసి ఇతర దేశాలకు ఇక్కడ పండిన ఉత్పత్తులను ఎగుమతి చేస్తామన్నారు. తెలంగాణలో మీ పార్టీకి బలమే లేదు.. మీరేమీ చేస్తారని ఒకాయన అంటాడు.. నీవు పుట్టుకతోనే బలంతో పుట్టావా? నీ కంటే ముందు కాంగ్రెస్ అధికారంలో లేదా? నీవు ఎలా వచ్చావు? ఈ దేశం చాల మందిని చూసిందన్నారు. రాష్ట్రంలో రైతులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. మార్కెట్లలో కమీషన్ల దందా నడుస్తుంటే దళారులకు అంత ధైర్యం ఎక్కడ నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. వీరి వెనుక మంత్రులు లేకుండా ఈ స్థాయిలో బరితెగించి ఎక్కువ కమీషన్లు వసూలు చేయగలుగుతారా? అని ప్రశ్నించారు. నాలుగు రూపాయల కమీషన్ తీసుకోవాల్సిన చోట పది రూపాయలు తీసుకుంటున్నారని ఈ కమీషన్ల దందా ఎక్కడకు వెళ్లిందంటే బతుకమ్మ పండుగ వరకు వెళ్లిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా అవినీతేనని అవినీతి పరులను ఎట్టి పరిస్థితుల్లో కేంద్రం వదిలేది లేదని వారు ఎప్పటికైనా జైలుకు వెళ్లాల్సిందేనన్నారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారికి ఎలాంటి గతి పట్టిందో ఇపుడు అవినీతి చేసే వారికి అదే గతి పడుతుందని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు కొందరు జైలుకు వెళ్లగా మిగతా వారు అధికార పార్టీలో చేరిపోయారని ఎద్దేవా చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న మురళీధర్‌రావు



హాజరైన రైతులు

ఒక్క అభివృద్ధి పనీ లేదు

రాష్ట్రంలో ఒక్క అభివృద్ధి పని జరగడం లేదని రైతుల కోసం ఫసల్‌బీమా యోజన పథకం అమలు చేయమని కోరితే దీన్ని సక్రమంగా అమలు చేయడం లేదని ఇళ్లు కట్టిస్తామని కేంద్రం నుంచి డబ్బు తీసుకుని ఒక్క ఇల్లు కట్టించడం లేదని ఆరోపించారు. దీనిపై కేంద్రం ప్రశ్నిస్తే రాష్ట్రంపై అధికారం చెలాయిస్తున్నారని గగ్గోలు పెడతారన్నారు. ఇక నుంచి ఆ జిల్లా బీజేపీదేనని ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అనునిత్యం స్పందిస్తూ వారికి అండగా ఉంటామన్నారు.

రైతులకేదీ ప్రాధాన్యత: సుగుణాకర్‌రావు

ఈ కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ ప్రధాన కార్యదర్శి సుగుణాకర్‌రావు మాట్లాడుతూ రైతులంతా సంఘటితమై సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రైతు గిట్టుబాటు ధర, దళారీ వ్యవస్థ అరికట్టేందుకు రైతు పక్షాన తాము పోరాడతామన్నారు. ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటికూడా అమలు చేయకుండా పూర్తిగా ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని మండి పడ్డారు. కేసీఆర్ 40 నెలల పాలనలో రైతులను, ప్రజలను పట్టించుకోకుండా కుటుంబానికే ప్రాధాన్యతనిస్తూ అనునిత్యం ఐటి పరిశ్రమల చుట్టూ తిరిగితే బంగారు తెలంగాణ ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. రంగారెడ్డిజిల్లాను వెజిటేబుల్ హబ్‌గా తయారు చేస్తామన్న ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు పర్చకుండా ప్రతి రోజు రైతులను అనేక రకాలుగా ఇబ్బందులపాలు చేస్తున్నారని విమర్శించారు.

రైతులు సంఘాలు ఏర్పాటు చేసుకోవాలి: కృష్ణంరాజు

జాతీయ ఉద్యానశాఖ బోర్డు సభ్యులు సత్య కృష్ణంరాజు మాట్లాడుతూ రైతులు సంఘాలుగా ఏర్పడితే జాతీయ ఉద్యానబోర్డు నుంచి రాయితీపై పాలీ హౌస్‌లు, కోల్డ్‌స్టోరేజ్‌లు, ఇతర పరికరాలు పంపిణీ చేస్తామన్నారు. జాతీయ ఉద్యానబోర్డుకు గతంలో రూ. 350 కోట్ల బడ్జెట్ ఉండేదని మోదీ ప్రధాని అయిన తరువాత రూ. 850కోట్లకు పెంచారని చెప్పారు. ఉద్యాన బోర్డు అమలు చేసే పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'కేంద్ర పథకాలను నీరుగారుస్తున్నారు'

కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడితే ఆ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నీరుగారుస్తుందని బీజెపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సిహారెడ్డి అన్నారు. జిల్లాలో ఉన్న రైతు బజార్లలో దళారుల రాజ్యం నడుస్తుంధని ఎంతో కష్టపడి పంటలు పండించిన రైతులకు సరైన గిట్టు భాటు ధర లేక మరింత అప్పుల పాలవుతున్నారన్నారు. సమయానికి బ్యాంకు రుణాలు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే ఏనాడు వ్యవసాయం చేయకుండా ఏసీల్లో తిరిగే కేసీఆర్‌కు ఉత్తమ రైతు అవార్డు రావడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ప్రముఖ విత్తన కంపెనీ యాజమాన్యాలతో ఒప్పందం కుదుర్చుకొని ఉత్తమ రైతు అవార్డు తీసుకున్న కేసీఆర్ రాష్టంలోని రైతులను పట్టించుకోకపోతే రైతులకు అండగా ఉద్యమాలు చేయక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు భోజిజిరెడ్డి, విజయ, బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఆచారి, అంజన్‌కుమార్, నర్సింహారెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి, కిసాన్‌మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. పాపయ్యగౌడ్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కె. ప్రతాప్‌రెడ్డి, జంగయ్యయాదవ్, మాదవాచారి, సుధాకర్‌శర్మ, అర్జున్‌రెడ్డి, యాదీష్, మధన్‌మోహన్‌గుప్త, వెంకటేష్‌గౌడ్, సుధర్శన్‌యాదవ్, భాషామల్లారెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

చెమటోడ్చి పండిస్తాం..



గ్రామాల్లో ఎన్నో కష్టాలు పడుతూ ఎండకు, వానకు చెమటోడ్చి పంటలు పండిస్తాం. పండించిన పంటలు కూరగాయలు, ఆకుకూరలు నగరంలోని రైతు బజారులకు తరలిస్తే అక్కడా రైతుకు అడుగడుగునా మోసమే, కూరగాయలకు గిట్టు బాటు ధర లేకపోవడంతో పాటు దళారుల భాదలు అధికంగా ఉన్నాయి. గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ప్రభుత్వాలు రైతులను ఆదుకోవాలి.

-ఎడమ రాంరెడ్డి, రైతు ,మంచాల మండలం

గిట్టుబాటు లేదు..



సంవత్సర కాలం మెత్తం కష్టపడి పంటలు పండిస్తే ఆ పంటలకు గిట్టుభాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితులు చాలా వచ్చాయి. రైతులు కూరగాయలను మార్కెట్‌కు తరలించడానికి సరైన సమయంలో బస్సులు నడపాలి. ప్రభుత్వం నిర్ణయించిన 4 రూపాయలున్న కమీషన్‌ను 12 రూపాయలు వసూలు చేస్తున్న దళారీ వ్యవస్థను రైతు బజారుల్లో సాగకుండా చూడాలి.

-దంటు మదుసూదన్‌రెడ్డి రైతు, మంచాల మండలం ఆరుట్ల

సమస్యలు పట్టించుకోవడం లేదు..



రైతుల సమస్యలను పట్టించుకోవడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. నగరంలో ఉన్న మాదన్నపేట, మీర్‌ఆలాంమండిల వద్ద రైతులు పండించిన కూరగాయలు అమ్ముకోవడానికి దళారులదే రాజ్యం. మార్కెట్‌కు వెళితే అక్కడా రైతులకు తాగునీరు, షెడ్లు ఉండవు. బీజేపీ కిసాన్‌మోర్చ రైతు పంచాయితీ కార్యక్రమం పెట్టడం చాలా నందంగా ఉంది.

-ఏనుగు రాంరెడ్డి రైతు, నాదర్‌గూల్

వ్యవసాయం కష్టంగా..



ఈ రోజుల్లో వ్యవసాయం చేయాలంటే చాలా కష్టంగా ఉంది. ఒక్కరోజు కూలీ 3 నుంచి 4 వందలు ఇస్తే తప్పా పని చేయడానికి కూలీలు రావడం లేదు. కూరగాయలు చెడిపోకుండా రైతులందరికి అందుబాటులో కోల్డ్ స్టోరేజీలను ఏర్పాటు చేయాలి . రైతు పండించిన పంటలను స్వయంగా రైతులే అమ్ముకునేలా దళారులను మార్కెట్‌ల వద్ద కు రాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి.

-సుగుణ మహిళా రైతు రాంచంద్రగూడ మహేశ్వరం మండలం



'రగ్బీతో మానసికోల్లాసం'

ఘట్‌కేసర్: యుద్ధక్రీడ అయిన రగ్బీతో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసం, ధైర్యం పెరుగుతుందని విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ అన్నారు. మండల కేంద్రంలోని విజ్ఞాన్ హైస్కూల్‌లో సోమవారం రగ్బీ క్రీడపై అవగాహన కల్పించేందుకు ఆస్ట్రేలియా, స్కాట్లాండ్, ఇంగ్లాండ్ దేశాలకు చెందిన శిక్షకులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కోచ్ ఇయాన్ పాలర్, డెవిడ్ కాక్‌బర్న్, జేమ్ పరిడన్‌లను ఎంపిక చేసినట్లు తెలిపారు.

మ్యాన్‌హోల్‌కు
మూతను అమర్చిన అధికారులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

కీసర రూరల్: మూత లేకుండా ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్‌ను గ్రామపంచాయతీ సిబ్బంది బాగుచేశారు. సోమవారం ఆంధ్రజ్యోతి దిన పత్రికలో నోళ్లు తెరుచుకున్న మ్యాన్ హోల్లు అనే శీర్షికన ప్రచురితమైన విషయం విదితమే. ఈ కథనానికి స్పందించిన జిల్లా పంచాయతీ అధికారి సురేష్‌మోహన్ కీసర పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. డీపీవో ఆదేశాల మేరకు కీసర గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి సిద్ధార్థ పాఠశాల రోడ్డులో పాడైన మ్యాన్‌హోల్ స్థానంలో నూతన మ్యాన్‌హోల్ మూతను అమర్చారు.

నిమజ్జన ఏర్పాట్లను
పరిశీలించిన తహసీల్దారు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్ రూరల్: మండలంలోని ఏదులాబాదల్‌లో గల లక్ష్మీనారాయణ చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను సోమవారం తహసీల్దారు రాజేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చెరువు కట్ట వద్ద బారికేడ్లను ఏర్పాటు చేయాలని తెలిపారు. అలుగు వద్ద లైటింగ్ తక్కువగా ఉందని వెంటనే పెద్దమొత్తంలో విద్యుత్‌లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. వినాయక నిమజ్జనం కోసం వచ్చిన గణనాథులను, వాహనాల నెంబర్లను సైతం నమోదు చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా చిన్నారులను, మహిళలను చెరువులోకి అనుమతించకుండా చూడాలని రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టె శంకర్, ఎస్ఐ సి.హెచ్ శేఖర్, వీఆర్‌ఓ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రోళ్ళ మురళి, చిలుగూరి లక్ష్మన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వృథాగా పోతున్నా పట్టించుకోరా?



కరీంగూడ రోడ్డులో పైపు పగిలి వృథాగా పోతున్న తాగునీరు

ఘట్‌కేసర్: ఎంతో విలువైన గోదావరి జలాలు వృథాగా పోతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఘట్‌కేసర్ నుంచి కరీంగూడకు వెళ్లే దారిలో ఆరు నెలలుగా గోదావరి నీటిపైపు లైను పగిలి నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. దీంతో ఆ ప్రాంతంలోని బీటీ రోడ్డు మొత్తం గుంతలమయంగా మారింది. ఇంతా జరుగుతున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం విశేషం. ఘట్‌కేసర్ నుంచి జిల్లా కలెక్టరేట్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు కావడంతో రోడ్డుపై తాగునీరు ప్రవహిస్తున్న విషయమై ప్రతిఒక్కరూ చూస్తూ ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఒకవైపు తాగునీరు లభించక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరోవైపు నీరు వృథాగా పోతున్నా అధికారులు ఏమి చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. వర్షాకాలం కావడంతో లీకేజిలతో తాగునీరు కలుషితం అయ్యి జనాలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తాగునీటిని అరికట్టి గుంతలు పడిన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

గుంతల మయంగా నాగారం-దమ్మాయిగూడ రోడ్డు

- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

కీసర: గుంతలు పడి, కంకర తేలి నాగారం-దమ్మాయిగూడ రోడ్డు మరీ అధ్వానంగా మారింది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్థులు వాపోతున్నారు. కీసర మండల పరిధిలోని నాగారం గ్రామం నుంచి దమ్మాయిగూడ రోడ్డుకు అనుసంధానంగా ఉండే రోడ్డుకు గతంలో పాలకుల చొరవతో దాదాపు కోటి 25 లక్షల నిధులతో కొంత మేర సీసీ రోడ్డు మంజూరు చేసుకొని ఆ దారి గుండా రాకపోకలు సాగిస్తున్నారు. మిగతా రోడ్డుకు పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో బీటీ రోడ్డు వేయడం జరిగింది. కాగా ఈ దారిగుండా ఉదయం మొదలుకొని, రాత్రిళ్ల వరకు నిత్యం ద్విచక్ర వాహనాలు, ఫోర్‌వీలర్లు, రాత్రి 10 ఆనంతరం అతి పెద్ద వాహనాలు రాకపోకలు సాగించడం వల్ల సీసీ రోడ్డుకు, బీటీ రోడ్డుకు మధ్యలో రోడ్డు మొత్తం గుంతలుగా మారి, కంకర తేలి మరీ అధ్వానంగా మారింది. మరీ ముఖ్యంగా దమ్మాయిగూడ సాయిబాబ ఆలయం, విజయ బ్యాంక్ ముందు



గుంతలమయంగా మారిన రోడ్డు

రోడ్డు పెద్దపెద్ద గుంతలు పడ్డాయి. దీంతో ఈ దారి గుండా ప్రయాణించే వాహనాదారులు కంకర తేలిన దారి గుండా ప్రయాణించలేక నానా అవస్థలు పడుతున్నారు.కాగా రాత్రిళ్లు పూర్తిగా అంధకారంలో ఉండే ఈ దారి గుండా ప్రయాణించే సమయంలో పలువురు వాహనదారులకు రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు కూడా చాలానే ఉన్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. అసలే వర్షా కాలం గుంతమయం, కంకర తేలిన రోడ్డు కాస్త, మరీ దారుణ పరిస్థితికి చేరే అవకాశం ఉందని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు.అదే విధంగా అహ్మద్‌గూడ ఐకామ్ పరిశ్రమ వద్ద కైడా రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతో ప్రయాణీకులు,వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఓవైపు ప్రభుత్వం నగరంలో ఎక్కడ రోడ్డు గుంతలు కనిపించిన వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నగరంలోలాగే గ్రామీణ ప్రాంతాలలోని ఉన్న రోడ్లకు కూడా మోక్షం కలిగించాల ని,సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి కంకర తేలి, అధ్వానంగా మారిన నాగారం-దమ్మాయిగూడ రోడ్డును వెంటనే మరమ్మత్తులు చేపట్టి ప్రయాణాలను సులభతరం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం



ప్రధాన రహదారిపై పడిన గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఐకామ్ పరిశ్రమ వద్ద రోడ్లకు పడిన గుంతలకు వెంటనే మరమ్మత్తులు చేపట్టిన ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

-గూడురు ఆంజనేయులుగౌడ్ నాగారం గ్రామస్థుడు

వెంటనే మరమ్మతులు చేపట్టాలి



నిత్యం రద్దీగా ఉండే నాగారం-దమ్మాయిగూడ ప్రధాన రోడ్డులో పడిన గుంతలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి. రాత్రిళ్ల అంధకారంలో ఉండే ప్రధాన రహదారిపై వర్షా కాలంలో గుంతలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.

-శ్రీహరి, ఎంపీటీసీ దమ్మాయిగూడ

ఉపాధి హామీ కూలీల ఆందోళన

ఘట్‌కేసర్: పనులు చేయించుకుంటున్నారు తప్ప కూలీ డబ్బులు చెల్లించడం లేదని ఉపాధి హామీ కూలీలు సోమవారం ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. నాలుగు నెలలగా పనులు చేస్తున్న కూలీడబ్బులు ఇవ్వక పోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వాపో యారు. ఈ విషయాన్ని అధికారులకు, ప్రజాప్రతినిధులకు వివరించినా వారి గోడ వినేవారు కరువయ్యారి ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రైవేటు కూలీలు మానుకొని ఉపాధి పథకం కింద పనులు చేసే పస్థులుండాల్సిన పరిస్థితి నెలకొనాయన్నారు. నిత్యం గుంతలు తీయడం, మొక్కలు నాటడం, కంచెలు ఏర్పాటు చేయడం వంటి పనులు చేశామని ఇకనైనా అధికారులు తమ డబ్బులు చెల్లించకపోతే ఆందోళ నను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంకుశాపూర్ గ్రామానికి చెందిన ఆయా ద్వారా ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న కూలీలు

ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయం
ఏర్పాటు అభినందనీయం

మండల విద్యాధికారి నర్సింహారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్: ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయంను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండల విద్యాధికారి బద్దం నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని ప్రతాప్‌సింగారంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం 'రూం టూ రీడ్' అనే స్వచ్ఛంద సంస్థ గ్రంథాలయంను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎంఈవో నర్సింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం చేయాలన్నారు. తద్వారా జ్ఞానం పెరుగుతుందన్నారు. గ్రంథాలయాలను జ్ఞాన బండాగారాలని పిలుస్తారని అన్నారు. గ్రందాలయంలో పుస్తకాలు, బెంచీలు, పుస్తకాలు అమర్చడానికి ర్యాక్‌లు తదితర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాషగళ్ళ అండాలు, ప్రధానోపాధ్యాయులు కరుణ, ఎస్.ఎం.సి చైర్మన్ రాజేష్, ఎస్.ఎం.సి సభ్యుడు బద్దం కుమార్, రూం టు రీడ్ సంస్థ కరస్పడెంట్ పద్మశ్రీ, విద్యార్థులు పాల్గొన్నారు.



పాఠశాలలో గ్రంథాలయంను ప్రారంభిస్తున్న ఎంఈవో నర్సింహారెడ్డి

'ఈత వనాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి'

ఘట్‌కేసర్ రూరల్: ఈత వనాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎక్సైజ్ ఎస్ఐ పద్మారావు అన్నారు. మండలంలోని వెంకటాపూర్‌లో గల తాళ్ళకుంట చెరువు కట్ట వద్ద సోమవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఈతమొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈత వనాలను సమృద్ధిగా పెంచి గీతా కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మొక్కలను నాటడంతోనే సరిపోదని వాటిని నిరంతరం పరిరక్షించినప్పుడే హరితహారం కార్యక్రమానికి సార్థకత లభిస్తుందన్నారు. పెరిగిపోతు న్న వాతావరణ కాలుష్య నివారణకు మొక్కల పెంపకమే పరిష్కార మార్గమని అన్నారు. గీతా కార్మికుల అభివృద్దికి ప్రభుత్వం కృషి చేస్తుందని గుర్తుచేశారు. గీతా కార్మికులకు ప్రమాదబీమా పెంచి వారిని ఆదుకుంటుందని తెలిపారు. అంతేకాకుండ గీతాకార్మికులకు పింఛన్లు సైతం అందజేస్తున్నట్లు గుర్తుచేశారు. నాటిన ఈత మొక్కలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగపూరి కృష్ణవేణి, ఉపసర్పంచ్ బండారి శైలజ, నాయకులు బుర్ర వెంకటేష్‌గౌడ్, గీతా కార్మికులు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.



ఈత మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ ఎస్ఐ పద్మారావు తదితరులు

ఆటే.. ఔషధం



- ప్రతిభ ఉన్నా...ప్రోత్సాహం కరువు
- మెజార్టీ పాఠశాలల్లో పీఈటీలు, పీడీలు లేరు
- సౌకర్యాలు కరువై మరుగున పడుతున్న క్రీడాకారులు
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం

వికారాబాద్ యాచారం: దేశ కీర్తి ప్రతిష్టలను విశ్వవ్యాప్తం చేయడంలో క్రీడాకారుల పాత్ర ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. హాకీ పితామహుడు ధ్యాన్ చంద్, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండ్యూలర్, టెన్నిస్ క్రీడాకారిణి సానియా మీర్జా, బ్యాడ్మింటన్ స్టార్స్ పుల్లెల గోపీ చంద్, సైనా నెహ్వాల్, పీవీ సింధు.. ఇలా ఎంతో మంది క్రీడాకారులు మనదేశ కీర్తిపతాకాన్ని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించారు. క్రీడల్లో ప్రతిభ కనబరచి దేశానికే గర్వకారణంగా నిలిచారు. ఇలాంటి క్రీడాకారులు వేలాది మందికి మన దేశం పుట్టినిల్లు వంటిది. వారంతా తమకు తాము పేరు సంపాదించడమే కాకుండా మన దేశానికి కూడా వన్నె తెచ్చారు. కానీ దశాబ్దాలు గడుస్తున్నా మిగతా దేశాలతో పోలిస్తే క్రీడల్లో మనం వెనుకంజలో ఉన్నాం. ఒలింపిక్స్‌లో మిగతా దేశాలు వందలాది పతకాలు సాధిస్తుంటే మనం రెండంకెల మార్కును దాటలేకపోతున్నాం. నేడు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు తదితర విశేషాలతో ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం..

ఈ రోజునే ఎందుకంటే..

భారతదేశ హాకీ పితామహుడు ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఏటా ఆగస్ట్ 29వ తేదీన జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటారు. ధ్యాన్‌చంద్ ఒలింపిక్స్ క్రీడల్లో మన దేశం తరపున ప్రాతినిధ్యం వహించి 1928, 1932, 1936లలో వరుసగా స్వర్ణపతకాలను సాధించాడు. 1926-1948 మధ్య హాకీలో 400కు పైగా గోల్స్‌తో రికార్డు సృష్టించాడు. ఇతని సేవలకు గుర్తుగా ప్రభుత్వం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జీవితకాల పురస్కారంగా మేజర్ ధ్యాన్‌చంద్ అవార్డులను ప్రధానం చేస్తోంది.

మరుగున పడుతున్న ప్రతిభ..

గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ గల క్రీడాకారులు చాలా మంది ఉన్నప్పటికీ వారికి తగిన ప్రోత్సాహం, సౌకర్యాలు లేక వెలుగులోకి రావడం లేదు. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి దానికి తగ్గ శిక్షణనిచ్చి వెలుగులోకి తేవాల్సిన పీఈటీలు, ఫిజికల్ డైరెక్టర్ల నియామకంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వ్యవహరిస్తోంది. కేవలం నగరాలు, పెద్ద పట్టణాల్లో నివాసం ఉంటూ తల్లిదండ్రుల ప్రత్యేక శద్ధతో శిక్షణ తీసుకుంటున్న వారు మాత్రమే క్రీడల్లో తళుక్కుమంటున్నారు. 2016 ఒలింపిక్స్‌లో కాంస్యపతకం సాధించిన పీవీ. సింధును ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. స్వతహాగా క్రీడాకారులైన ఆమె తల్లిదండ్రులు తమ సొంత ఖర్చుతో ఇప్పించిన శిక్షణతో ఎదిగి స్టార్‌గా మారింది.

ఆడతామన్నా శిక్షణ ఇచ్చే వారు లేరు..

విభజనకు పూర్వం ఉమ్మడిగా రంగారెడ్డి జిల్లాలో మొత్తం 482 ఉన్నత, 285 ప్రాథమికోన్నత, 2033 ప్రాథమిక పాఠశాలలున్నాయి. వీటిలో కేవలం 241 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే పూర్తి స్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయులు అందుబాటులో ఉన్నారు. వీరిలో ఫిజికల్ డైరెక్టర్లు 61మందికాగా మిగతా 180మంది పీఈటీలు. మిగతా ఉన్నత పాఠశాలల్లో ఆయా పోస్టుల భర్తీ జరగలేదు. ఇక ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఎక్కడా వ్యాయామ ఉపాధ్యాయుల ఊసే లేకుండా పోయింది. మెజార్టీ పాఠశాలల్లో శిక్షకులు లేని కారణంగా విద్యార్థులకు క్రీడల పట్ల విపరీతమైన ఆసక్తి ఉన్నా సౌకర్యాల లేమితో ఆ దిశలో ముందుకు సాగే పరిస్థితి లేకుండా పోయింది.



క్రీడాకారులకు సౌకర్యాలు అంతంతే..

పాఠశాలల్లో అభివృద్ధికి ప్రభుత్వం ఇస్తున్న సౌకర్యాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేవలం 300ఉన్నత, 120ప్రాథమికోన్నత పాఠశాలల్లో మాత్రమే ఆటస్థలాలు ఉన్నాయి. ప్రాథమిక పాఠశాలల్లో అయితే ఒక్క చోట కూడా ఆటస్థలం లేదు. అభివృద్ధికి ఏటా కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న ప్రభుత్వం క్రీడా సామాగ్రి పంపిణీకి మాత్రం చర్యలు తీసుకోవడం లేదు.

పథకాలు ఉన్నా ప్రయోజనం సున్నా..

గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడానికి పంచాయత్ ఖేల్ ఖూద్ అభియాన్(పైకా), గేమ్స్ కింద ప్రతి ఏటా క్రీడాంశాల్లో పోటీలను నిర్వహిస్తోంది. ఈ పథకాలకు ఏటా లక్షల రూపాయలు ఖర్చవుతున్నాయి. కానీ క్రీడాకారులకు మాత్రం ఒరిగేదేం లేదు. ఎందుకంటే పాఠశాలల్లో శిక్షకులు, సౌకర్యాలు కల్పించకుండా క్రీడలను నిర్వహించడం వల్ల ఎలాంటి ప్రయోజనం కలగడం లేదు. పాఠశాలల్లో క్రీడలకు పీరియడ్ కేటాయించాలన్న డిమాండ్ హామీలకే పరిమితమైంది. అమలుకు నోచుకోవడం లేదు.

భూములకు ఉండాల్సిన రికార్డులివే!

భూములు ఉన్న ప్రతి రైతు, పట్టాదారు తప్పనిసరిగా భూమి రికార్డుల గురించి తెలుసుకోవాలి. భూముల వివరాలు ఆయా రికార్డుల్లో నమోదై ఉండాలి. వ్యక్తిగత హక్కు పత్రాలు ఉండి, భూమి స్వాధీనంలో ఉన్నప్పుడు మాత్రమే భూమిపై హక్కుకు పూర్తి భద్రత ఉంటుంది.



ఆయా భూములకు సంబంధించి రెవెన్యూ కార్యాలయాల్లో ఉండే రికార్డులివే

భూమి రకం	సంక్రమించిన విధానం	ఉండవలసిన రికార్డులు
1. పట్టాభూమి	కొనుగోలు	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క నెం-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టర్, గ్రామ లెక్క నెం-3, గ్రామ లెక్క నెం-4 రిజిష్టర్డ్ సేల్ డీడ్, ఫారం 13బీ సర్టిఫికెట్, (తెల్ల కాగితంపై కొనుగోలు చేసినట్లయితే).
2. పట్టాభూమి	అసైన్‌మెంట్	పట్టాభూమి అసైన్డ్ చేసే అవకాశం లేదు.
3. పట్టాభూమి	ఆక్రమణ	ఆక్రమణ చేస్తే కేసవుతుంది.
4. పట్టాభూమి	కౌలు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు, గ్రామ లెక్క-3, 38ఈ సర్టిఫికెట్, (రక్షిత కౌలుదారు సర్టిఫికెట్), పట్టాదారుపాసు పుస్తకం.
5. పట్టాభూమి	కుదువ-తనఖా	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బీ రిజిష్టరు గ్రామ లెక్క-3, పట్టాదారు పాసుపుస్తకం.
6. ప్రభుత్వ భూమి	అసైన్‌మెంట్	గ్రామ లెక్క-1, గ్రామ లెక్క-2, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్ ఎఫ్ఎంబీ లేదా టిప్పన్, (సబ్ డివిజన్ఉన్నప్పుడుమాత్రమే), 1బి రిజిష్టర్, పీపీబీ, టీడీ అసైన్డ్‌మెంట్ రిజిష్టరు, అసైన్డ్ పట్టా.
7. ప్రభుత్వ భూమి	ఆక్రమణ	గ్రామ లెక్క-4సీ, గ్రామ లెక్క-3.
8. ఈనాం భూములు	పట్టాపొందిన ఈనాం భూములు	గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్‌ఫారం-1, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, ఓఆర్‌సీ సర్టిఫికెట్, సేత్వార్, ఎఫ్ఎంబీ, టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నపుడు మాత్రమే), పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.
9. ఈనాం భూములు	పట్టా పొందని ఈనాం భూములు	గ్రామ లెక్క-3, ఈనాం ఫెయిర్ రిజిష్టర్.
10. సీలింగ్ భూములు	వారసత్వం	కుదరదు.
11. సీలింగ్ భూములు	ఆక్రమణ	ప్రభుత్వభూమి ఆక్రమణ పరిధిలోకి వస్తాయి.
12. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 ముందు ఆక్రమణ	ఎఫ్ఆర్‌సీ రిజిష్టర్, అటవీ హక్కుల రిజిష్టరు, అటవీ హక్కు పత్రం.
13. అటవీ భూములు	2005 డిసెంబర్ 13 తరువాత ఆక్రమణ	అటవీ చట్టం 1986 ప్రకారం అటవీభూమి ఆక్రమణ నేరం.
14. దేవాదాయ భూములు	కౌలు	ఎండోమెంట్ రిజిష్టర్, గ్రామ లెక్క-3.
15. దేవాదాయ భూములు	కొనుగోలు	ఈ భూముల కొనుగోలు హైకోర్టు అనుమతితో జరగాలి. కొనుగోలు చేశాక ఇవి పట్టా భూములగా మారుతాయి. పట్టా భూముల రిజిష్టరులో ఈ వివరాలు నమోదు చేస్తారు.
16. దేవాదాయ భూములు	ఆక్రమణ	ఆక్రమిస్తే కేసవుతుంది.
17. పట్టాభూమి	వారసత్వం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పీపీబీ లేదా టీడీ.
18. పట్టాభూమి	స్త్రీ ధనం-పసుపు కుంకుమ	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, పట్టాదారు పాసుపుస్తకం.
19. పట్టాభూమి	దానం	సేత్వార్ లేదా ఆర్ఎస్ఆర్, ఎఫ్ఎంబీ లేదా టిప్పన్ (సబ్ డివిజన్ ఉన్నప్పుడు మాత్రమే) గ్రామ లెక్క-2, ఆర్ఓఆర్ ఫారం-1, 1బి రిజిష్టరు, గ్రామ లెక్క-3, గ్రామ లెక్క-4, గ్రామ లెక్క-9, రిజిష్టరు దాన పట్టా, పట్టాదారు పాసుపుస్తకం, టైటిల్ డీడ్.

'తెలుగు'కు పడదాం గొడుగు

- ఆదరణ కోల్పోతున్న తెలుగు భాష
- ఆంగ్లంపై మోజుతో తల్లిలాంటి భాషను విస్మరిస్తున్న తెలుగువారు..
- నేడు తెలుగు భాష దినోత్సవం, గిడుగు రాంమూర్తి జయంతి

ఉమ్మడి జిల్లా అన్ని భాషలకు నిలయంగా ఉంది. జిల్లా నగరం చుట్టూ విస్తరించి ఉండడంతో మరాఠి, కన్నడ, బెంగాలీ, ఉర్దూ, హింది తదితర భాషలవారు ఉన్నారు. మాట్లాడేవారి మాటకు వినే వారి అవగాహనకు చాలా తేడా ఉంది. అలాగే మనం మాట్లాడేటప్పుడు ఒకే పదాన్ని ఒక సారి ఒక రకంగా, మరోసారి మరోలా చెబుతాం. నేడు ఆంగ్లంపై మోజుతో తేనెకంటే మధురమైన తెలుగు భాషను కించపరుస్తున్నారు. నేడు ఆంగ్లంపై ఉన్న మోజుతో మన పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించి కన్న తల్లిలాంటి తెలుగుభాషకు తీరని ద్రోహం చేస్తున్నామనే విషయం గమనంలో పెట్టుకోవాలి. నేడు తెలుగు భాష దినోత్సవం సందర్భంగా ఆంధ్రజ్యోతి ప్రత్యేక కథనం.. - యాచారం

అ ఆ ఇ ఈ

తెలుగు భాష సేవలో జిల్లాలో అనేక మంది కవులు రచయితలున్నారు. కాని నేటి పాలకులు తెలుగు పండితులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడం దారుణమే. ఇంతెందుకు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో తెలుగుపండిట్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయలేకపోతుంది. మన పొరుగు రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో అధికార భాషకు ప్రత్యేకంగా మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసుకొని మాతృభాషను కాపాడుకుంటున్నారు. పై రాష్ట్రాలలో మాతృభాషలోనే మాట్లాడాలని నిబంధన ఉంది. మాతృభాషకు అదనంగా 20 మార్కులు అధికంగా వేస్తున్నారు. అంతేకాకుండా తమిళనాడులో పదో తరగతి వరకు మాతృభాషలోనే చదవాలని నిర్బంధం చేశారు. ఈ విషయం తెలంగాణ ప్రభుత్వానికి తెలిసి కూడ పట్టించుకోలేక పోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలుగు భాషను పకడ్బందీగా అమలు చేస్తామని ఉద్యమ సమయంలో కేసీఆర్ హామీ ఇచ్చి నేడు మాటమార్చుతున్నారని తెలుగు పండిట్‌లు ఆందోళన చెందుతున్నారు.

ప్రపంచీకరణతో కనుమరుగవుతున్న తెలుగు భాష

నేడు ప్రపంచీకరణతో తెలుగుభాష కనుమరుగవుతున్నట్లు పాలకులకు తెలిసినా పట్టించుకోలేకపోతున్నారు. నేడు ప్రభుత్వ కార్యాలయాలలో వివిధ రకాల లేఖలు ఆంగ్లంలోనే ప్రచురించి పంపుతున్నారు. ఉత్తరప్రత్యుత్తరాలు, సర్క్యులర్లు తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకుంటామని అప్పటి రాష్ట్ర అధికార భాషాపండితుడు గజ్జెలరామచంద్రా రెడ్డి ఇచ్చిన హామీ కూడా నేటికి అమలుకునోచుకోవడం లేదు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగులోనే ఉండాలనే నిబంధన అమలు చేయాలని ఆయన ఆదేశాన్ని నేటికి పాలకులు పట్టించుకోవడం లేదంటే అధికార భాషపై పాలకులకున్న ప్రేమ అర్థమవుతోంది. విదేశాల్లో ఉన్న వారు మనం ఏదో కోల్పోతున్నామనే బావనతోనే తెలుగో భాషను తెలుగు పండిట్లను నియమించుకొని నేర్చుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో తెలుగుభాష రాని కలెక్టర్లు తెలుగు పండిట్‌లను నియమించుకొని తెలుగురాయడం, మాట్లాడడం నేర్చుకున్నారు.

వీటిని విధిగ నెరవేర్చాలి

తెలంగాణ రాష్ట్రంలో తెలుగుభాష పరిరక్షణకు ప్రత్యేక మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలి. నేడు ఇంటర్, డిగ్రీ దాక తెలుగు, హిందీ భాషలలో ఏదో ఎంచుకోవాలని ఆప్షన్ ఇవ్వడం మాని డిగ్రీ, పీజీ వరకు తెలుగు బాషను విధిగ అమలు చేయాలి. ప్రభుత్వ కార్యాలయాలలో అన్ని రకాల లేఖలను విధిగ తెలుగులోనే రాయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. తెలుగు ప్రాదికార సంస్థను ఏర్పాటు చేయాలి. ఇందుకు గాను కొంత బడ్జెట్‌ను కేటాయించాల్సి ఉందది. ఇతర రాష్ట్రాలలో, ఇతర దేశాలలో ఉన్న తెలుగు వారి కోసం ప్రత్యేకంగ తెలుగు విశ్వవిద్యాలయం, తెలుగు అంతర్జాతీయ కేంద్రం ఏర్పాటు చేయాలి. రాష్ట్ర సర్వీసుల నియామకాల్లో తెలుగు మాద్యమం అభ్యర్థులకు 20శాతం మార్కులు అధికంగా కలపాలి. తల్లివేరును వేరు చేస్తే చెట్టు ఎండిపోతుంది. అలాగే అమ్మభాషను నిర్లక్ష్యం చేస్తే జాతి సంస్కృతి అంతరిస్తుందని ప్రముఖ కవి డాక్టర్ సి.నారాయణ రెడ్డి హెచ్చరించినా రాష్ట్ర నాయకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తెలుగు భాషకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని చాలా కాలంగా తెలుగుపండిట్లు, కవులు పాలకులను కోరుతున్నా వినిపించుకోవడం లేదు. తెలుగు భాషకు విదేశాల్లో ఆదరణ పెరుగుతుంది. కానీ రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యం వల్ల తెలుగు పుస్తకాలు, సా హిత్యం మరుగున పడుతుంది. సర్కారు, ప్రైవేటు బడులలో తెలుగు బాషను విధిగ బోధించాలనే నిబంధన వి.దించాలని పలువురు తెలుగు పండింట్లు కోరుతున్నారు.



కార్పొరేట్ పాఠశాలల్లో తెలుగు మాట్లాడనీయడం లేదు

మాతృభాషను ప్రేమించడం లేదు. రోజురోజుకు భాషను విస్మరిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉత్తరప్రత్యుత్తరాలు తెలుగోలోనే ఉండేలా పాలకులు చర్యలు తీసుకోవాలి. కార్పొరేట్ కళాశాలల్లో తెలుగు మాట్లాడడం, చదవడం నేరంగ చూస్తున్నారు.

- వెంకట్ తెలుగు పండిట్, ప్రభుత్వ కళాశాల లెక్చరర్



మాతృభాషను గౌరవించని వారు ద్రోహులే..

కన్నతల్లి లాంటి మాతృభాషను గౌరవించని వారు రాష్ట్ర ద్రోహులే అవుతారు. తెలుగులో మాట్లాడడం, రాయడం నామోషిగా ఫీల్ అవుతుండడం బాధకలుగుతుంది. తల్లి దండ్రులను మమ్మీ, డాడి అనడం బాధ కలుగుతుంది. జన్మనిచ్చిన తల్లిని మమ్మి అంటూ చంపుతున్నారు.

- గండుశంకరయ్య, తెలుగుపండిట్, మీర్‌ఖాన్‌పేట

వర్షాకాలం.. జరభద్రం

- దోమలు, ఈగలతో తస్మత్ జాగ్రత్త
- పరిసరాల పరిశుభ్రత చాలా అవసరం

యాలాల: వర్షాకాలం రోగాలు తెచ్చే కాలం.. పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత కూడా చాలా అవసరం. ఇళ్ల చుట్టూ చెత్త చెదారం, మురుగు నీరు లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ చిన్నపాటి నీరు నిలిచినా అక్కడ దోమలు, ఈగలు వాలిపోయి రోగాలు తెచ్చిపెడతాయి. అందుకు ముందు జాగ్రత్తలు తీసుకుని వర్షాకాలంలో రోగాలు రాకుండా చూసుకోవాలి. వర్షాకాలంలో కుట్టే దోమల కారణంగా మలేరియా, ఫైలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా లాంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది. జ్వరం వచ్చిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం అవసరం. ఈ సీజనల్ వ్యాధులతో పాటు మూడురకాల దోమల బెడద పొంచి ఉంది. దోమ కాటు వేయడం వల్ల ప్రాణాంతక వ్యాధులు ప్రబలే ప్రమాదకర పరిస్థితులు ఉన్నాయని యాలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పలు సూచనలు, సహాలు చేశారు.



గ్రామంలో నిచిన మురుగు నీరు

ఫైలేరియా

కూలెక్స్ దోమ కాటువల్ల ఫైలేరియా(బోధకాలు) వ్యాధి వ్యాపిస్తుంది. కూలెక్స్ దోమలు సాధారణంగా ఇంటి చుట్టూ ఉండే మురికి నీటిలో సెప్టిక్ ట్యాంకులున్న ప్రాంతాల లో అధికంగా సంచరిస్తుంటాయి. రక్త పరీక్షతో వ్యాధి ఉందా లేదా అనే విషయం నిర్ధారించుకోవచ్చు. డీఈసీ మందు బిళ్లలను వినియోగించాలి.

మెదడువాపు

(జెఈ) ఇది అర్బో వైరస్ వల్ల కలిగే వ్యాధి. క్యూలెక్స్ దోమ కాటు వల్ల మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతుంది. పందులు, కొంగలలో వ్యాధి కారక వైరస్ ఉంటుంది. రెండు సంవత్సరాల నుంచి 14 సంవత్సరాల వయసు పిల్లలు ఈవ్యాధి బారిన పడే అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఆకస్మికంగా తీవ్ర జ్వరం, అపస్మారక స్థితికి చేరుకోవడం, వాంతులు, ఫిట్స్ వస్తే ఈవ్యాధి లక్షణాలుగా గుర్తించాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధి లక్షణాలను బట్టి చికిత్స ఉంటుంది.

మలేరియా

మలేరియాను తీవ్రమైన జ్వరంగా గుర్తించవచ్చు.ప్లాస్మోడియం అనే సూక్షజీవి వ్యాధికి కారణం. ఇవి రోగి కాలేయంలో కొన్ని రోజులు వృద్ధి చెంది రక్తంలోని ఎర్ర రక్త కణాలలో ప్రవేశిస్తాయి. రక్తంలో వృద్ధి చెందినప్పుడు మనిషికి జ్వరం వస్తుంది. ఎనాఫిలీస్ జాతికి చెందిన ఆడ దోమ వల్ల వ్యాధి ప్రబలుతుంది. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుంది. చలి,వణుకుతో కూడిన, రోజువిడిచి రోజు జ్వరం రావడం, తలనొప్పి, ఒంటి నొప్పులు వ్యాధి లక్షణాల.

డెంగ్యూ

ఈడీస్ దోమ కాటు ద్వార ఈ వ్యాధి సోకుతుంది. డెంగ్యూ జ్వరం, డెంగ్యూ హెమరేజ్, డెంగ్యూ షాక్ సిండ్రోమ్ రకాలు గల ఈ వ్యాధి వలన హఠాత్తుగా తీవ్ర జ్వరంతో వాంతులు, నొప్పితో కూడాన కంటి కదలికలు, క ఈళ్ల నొప్పులు వస్తాయి. ఈ వ్యాధికి చికిత్సపై జాప్యం చేయరాదు. వ్యాధి లక్షణాలు కనబడగానే వెంటనే ఆస్పత్రికి వెళ్లాలి.

చికున్‌గున్యా

ఈడీఎస్ దోమ కాటు వల్ల ఈ వ్యాధి వ్యాపిస్తుంది. చిన్నగా,నల్లగా ఉండే ఈ దోమలు తెల్లని మచ్చలు కలిగి ఉంటాయి. వీటిని టైగర్ దోమలంటారు. ఇవి పగటిపూట కుడతాయి. ఆకస్మత్తుగా తీవ్ర జ్వరం, తలనొప్పి, ఒల్లునొప్పులు, కొద్ది రోజుల పాటు ఉండి మళ్లీ తిరగబడుతుంది. ఈ వ్యాధి ఒకేసారి ఎక్కువ మందికి వ్యాపించే అవకాశాలున్నాయి. దోమ తెరలు వినియోగించడం, నీటి నిలువలు ఉండకుండా చర్యలు తీసుకోవడం, తాగి పడవేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లలో నీరు నిలువ ఉండకుండా చూడడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి.

ఆదర్శం.. ఆ పాఠశాల

- విద్యార్థుల కృషితో అభివృద్ధి చెందుతున్న కాశిరెడ్డిగూడ పాఠశాల

షాద్‌నగర్‌రూరల్: దాతల సహకారం.. విద్యార్థుల కృషి... ఉపాధ్యాయుల ప్రోత్సాహం పచ్చదనంతో పరిఢ విల్లుతూ ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తోన్నది. ఫరూఖ్‌నగర్ మండలం బూర్గుల శివారులోని కాశిరెడ్డిగూడ ప్రాథమిక పాఠశాల. ఒకటి నుంచి ఐదు తరగతుల వరకు ఉన్న పాఠశాలలో వంద మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాలలో పచ్చదనానికి బాటలు వేయాలని ఏడేళ్ల కింద ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్న శిరీష ఆలోచన చేశారు. తనాలోచనను ఆచరణలో పెట్టేందుకు తోటి ఉపాధ్యాయులతో చర్చించి విద్యార్థులతో కమిటీలు వేశారు. పర్యావరణ కమిటీ, పారిశుధ్య కమిటీ, ఆరోగ్య కమిటీ, క్రీడలు తదితర కమిటీలు వేశారు. పర్యావరణ కమిటీని ప్రధాన భాగస్వామిని చేసి మొక్కల పెంపకానికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పాఠశాల ఆవరణ పచ్చదనంతో నిండిపోయింది. పాఠశాల ఆవరణలో ఇంకుడుగుంత నిర్మాణంతో పాటు చెత్త డంపింగ్ యార్డును కూడా ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాల ఆవరణ వంకాయ, టమాట, చిక్కుడు, పుంటికూర, పాలకూర, బచ్చలి కూరలు పండిస్తున్నారు.



కమిటీ విద్యార్థులతో ప్రధానోపాధ్యాయురాలు శిరీష

దాతల సహకారంతో..

దాతల సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. బూర్గుల కేంద్రంగా పనిచేస్తున్న ప్రగతి వెల్ఫేర్ సొసైటీ విద్యార్థులకు వసతులు కల్పించేందుకు కృషిచేస్తుంది. నర్సరీ నుంచి 3వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం కొనసాగించేందుకు ఇద్దరు వలంటీర్లను నియమించారు. అదనపు తరగతి గది నిర్మాణంతో పాటు తరగతి గదుల్లో బెంచీలు సమకూర్చారు. వంట గది నిర్మాణం, విద్యార్థులకు భోజనం చేసేందుకు డైనింగ్ హాల్ నిర్మించారు. అంగన్‌వాడీ కేంద్రానికి గది నిర్మాణం, కిచెన్ షెడ్ నిర్మించారు. విద్యార్థులు చేతులు శుభ్రపర్చుకునేందుకు నల్లాలను ఏర్పాటు చేశారు. మినరల్ వాటర్ ప్లాంటు ద్వారా శుద్ధమైన తాగునీరు అందిస్తున్నారు. కంప్యూటర్ విద్యను నేర్చుకునేందుకు ఒక కంప్యూటర్‌ను బహుకరించారు.

అరుణోదయ సంస్థ సహకారంతో..

షాద్‌నగర్ కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న వరల్డ్ విజన్ ఇండియా అరుణోదయ సంస్థ పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తుంది. పాఠశాల ఆవరణ చుట్టూ గ్రామ పంచాయతీ ఉమ్మడి సౌజన్యంతో పాఠశాలకు ప్రహరీ నిర్మించి, గేటును ఏర్పాటు చేశారు. దీంతో నాటిన ప్రతి మొక్క పెరిగేందుకు అవకాశం కలిగింది. ఇటీవల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ రఘునందన్‌రావు ఉపాధ్యాయులను అభినందించారు.



పాఠశాలలో పెరిగిన బాదం చెట్లు

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **Who is the winner of World Food Prize for 2017?**
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. **Find the correct statement?**
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. **Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?**
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. **International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…**
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. **Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?**
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. **Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?**
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. **The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?**
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. **Who is the author of the book "I am HIV positive, so what"?**
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. **At present the number of Regional Rural Banks (RRBs) in India?**
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. **The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?**
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. **The first regional office of New Development Bank (NDB) was opened in..**
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. **Who is the Pakistan's new High Commissioner to India?**
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. **The Government of India's Disin vestment Target for 2017-18?**
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. **The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….**
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. **Which of the following countries is NOT a member of G7 group?**
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. **Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?**
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. **Match the following?**

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. **Which city will host the Summer Olympics in 2028?**
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. **Who is Hun Sen?**
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. **The new Chairman of Railway Board?**
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. **Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?**
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. **Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?**
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. **World's largest Gold consuming country?**
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. **Who resigns as MD & CEO of Infosys?**
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. **Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?**
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. **Who is the President of Argentina?**
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. **Which of the following statements is correct about Vice-President of India?**
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. **As per Census 2011 Final data, India's Literacy Rate?**
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. **The day which is celebrated as the Good Governance Day in India is...**
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. **Who is the new non-executive Chairman of Infosys?**
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. **Which of the following novel won the 2017 Man Booker International Prize?**
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. **The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?**
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. **Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?**
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. **As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?**
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. **As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?**
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. **Who is the new Chairman and Managing Director of Air India?**
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. **The 8th World Renewable Energy Technology Congress summit was held in..**
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. **Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..**
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. **The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?**
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. **Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?**
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

